తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

అక్టోబర్ -2023

వెల: ₹20





మరో రెండు
కార్టూన్ పోటీలు



# KNR PROPERTIES

BUY / SELL / LEASE




**Address:** 890, Hitech City,
Hyderabad- 500 081, Telangana
email: knrproperties54@gmail.com



హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రాంతంలో...

- ✦ హోటల్స్
- ✦ హాస్టల్ బిల్డింగ్స్
- ✦ కమర్షియల్ బిల్డింగ్స్
- ✦ ఆఫీస్ స్పేస్
- ✦ ఇండిపెండెంట్ హౌసెస్
- ✦ విల్లాస్
- ✦ అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్
- ✦ ప్లాట్స్ & ల్యాండ్స్

**Bank Loan Available**

అమ్మాలన్నా, కొనాలన్నా,
అద్దెకివ్వాలన్నా, అద్దె కావాలన్నా
సంప్రదించండి- **80000 45500**

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

జీ'వనం'లో నవ్వు
నవ వసంతం


**అక్టోబర్-2023**

**21వ సంవత్సరం**

**232 వ సంచిక**


*Publisher& Editor-*
*Ramu.P*

*Full Pillar* :
Bnim

*Cartoon Feature Editor*:
Bachi

*D.T.P:*
P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:*
Surya

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy



ముఖచిత్రం: సిమ్రాత్ కౌర్
కార్టూన్: బొమ్మన్

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,
*Cartonist* JSR
K.Sundaresayya &
Satyavathi
Md.Raj Mohammed
Satkala Bharathi
G.venkat reddy

*Creative Team*
Dr. K.Ramakrishna
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Gandhi
GopalKrishna
Sangram
Krishna
Bomman
Venkat
Dayakar

**సంవత్సర చందా-రూ.300/-**
(పోస్టల్ చార్జీలతో)

**2 సంవత్సరాల చందా-రూ.500/-**
(పోస్టల్ చార్జీలతో)

**జీవిత చందా- రూ.5000/-లు**


Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
***Ph* : 9849630637**

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad.
Cell. 9666680857.



గమనిక:

ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.


**Smile in Every Page...Satisfaction in Every Smile**

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...

## కథలు


| | | |
|---|---|---|
| కవి సమ్మేళనం | -నిమ్మగడ్డ కృష్ణ | -29 |
| ఆ సాకుతో! | -బొందల నాగేశ్వరరావు | -30 |
| వినరో బ్రదరూ... | | |
| వరహాల్రావ్ వాట్సాఫీసీకరణ గాథ | -డా॥ ఎమ్.వి.జె. భువనేశ్వరరావు | -34 |
| కాకిచమ్మలు | -భాగవతుల భారతి | -40 |


## శీర్షికలు


| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -9 |
| తెలుగా మజాకా?! | -డాక్టర్ కప్పగంతు రామకృష్ణ | -10 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -12 |
| ముళ్ళపూడి రమణీయ కథలు | -ముళ్ళపూడి వెంకటరమణ | -14 |
| స్మైల్ స్టార్స్ | -బాచి | -26 |
| తర్మారావు కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -38 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -50 |


## స్పెషల్స్


| | | |
|---|---|---|
| పాపం సుబ్బారావు | -గోపాలకృష్ణ | -8 |
| లెక్క | -దయాకర్ | -38 |


## సీరియల్


| | | |
|---|---|---|
| ఇందు చందు-నవ్వులవిందు | -కంద్లకుంట శరత్‌చంద్ర | -46 |


## కార్టూన్ శీర్షికలు


| | | |
|---|---|---|
| చేపా చేపా నవ్వించమ్మా | -మల్లాది వెంకటకృష్ణమూర్తి | -13 |
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -16 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -17 |
| ఈ నెల దినం | -రామ్‌శేషు | -19 |
| నవ్వే ఆనందం | -గోపాలకృష్ణ | -21 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -32 |
| కార్టూన్ బరస్ట్ | -వడ్డేపల్లి వెంకటేష్ | -36 |
| కోర్టూన్లు | -బాచి | -42 |
| క.కా.క.క | -బాచి | -44 |
| భలే బాస్ | -బొమ్మన్ | -45 |
| హాస్యబ్రహ్మలు | -అంతోటి ప్రభాకర్ | -45 |
| డబుల్ ధమాకా | -లేపాక్షి | -49 |















### ఈ సంచికలో కార్టూనిస్టులు

- జయదేవ్
- సరసి
- రామకృష్ణ
- లేపాక్షి
- గాంధీ
- గోపాలకృష్ణ
- బాచి
- బొమ్మన్
- దయాకర్
- నాగిశెట్టి
- ప్రసిద్ధ
- రామ్‌శేషు
- శర్మ
- తోపల్లి ఆనంద్
- వడ్డేపల్లి వెంకటేష్
- రఘు
- శేఖర్
- వందన శ్రీనివాస్
- చక్రవర్తి
- ప్రసాద్ కాజ
- శ్రీ
- దొరశ్రీ
- డేవిడ్
- టి.ఆర్.బాబు
- పద్మ
- ఎమ్.ఎ.రవూఫ్
- సునీల్
- సురేంద్ర
- గౌతమ్
- ఉలి
- సుధాకర్
- కన్నాజీరావు
- మణి
- క్రిష్
- శ్రీధర్
- శివప్రసాద్
- పెండేల
- సౌమ్య
- టి.భాస్కర్
- కాశ్యప్
- శేఖర్‌బాబు
- జకీర్

# హాయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు సన్నిహితులకు విజయదశమి శుభాకాంక్షలు!**

ఆనందం... ఎవరు కోరుకోరు?... అందరికీ కావాలి!
ఒక్కొక్కరూ ఒక్కో దారిలో వెతుక్కుంటూ ఆనందాన్ని పొందడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాం!
కానీ ఈ ఆనందం ముఖ్యంగా 'మానవ సంబంధాల'తో ముడిపడి ఉంటుందనే విషయం ఎంతమంది గ్రహించగలుగుతున్నాం?...
మన చుట్టూ ఉండే బంధు, మిత్రుల పట్ల మన ప్రవర్తన ఎలా ఉంది?... వాళ్ళతో మన సంబంధాలు ఎలా ఉన్నాయి? అని ఒకసారి ఆలోచించి... అందరితో ఏ భేషజాలు లేకుండా మనం ప్రవర్తిస్తే మనం కచ్చితంగా ఆనందంగా ఉండగలం. అందరూ కలిసినప్పుడు మనం పంచుకునే 'గత' జ్ఞాపకాలు కూడా ఆనందానికి హేతువులు. ఒక మిత్రున్ని పలకరించడానికి ఈ రోజుల్లో ఎన్నో మార్గాలున్నాయి. ఒక్క క్షణం తీరిక చేసుకుని, చేసే పలకరింపు వలన బంధాలు బలపడతాయి. కొందరు 'నువ్వు ముందా... నేను ముందా' అంటూ పలకరించడానికి 'అహం'కరిస్తుంటారు! ఇది ఎంతగా అంటే ఎప్పుడూ కలిసే... మాట్లాడే వాళ్ళు కొన్ని రోజులు కనబడకపోయేసరికి కూడా ఏమైందీ? ఎలా ఉన్నారంటూ అస్సలు స్పందించరు. దీని వలన ఎలాంటి సంబంధాలు కొనసాగవు. ఇది ఇలా కొనసాగితే చివరకు మనం ఒంటరిగా మిగలడం ఖాయం! మన భావాలు, భావనలు పంచుకోవడానికి నలుగురు ఉండాలి... మాట్లాడుకోవాలి... భావాలు పంచుకోవాలి... ఆనందంగా ఉండాలి!


ఈ గజిబిజీ జీవన విధానంలో సంతోషం సాంత్వనతోనే వస్తుంది. అది మన ఆత్మీయుల దగ్గరే దొరుకుతుంది. ఆనందం, సంతోషం 'అలా వచ్చి ఇలా పోయే' అలలలాంటివి. అయితే ఆనందం పొందడానికి అనవసర ప్రయత్నాలు ఏవీ చేయాల్సిన అవసరం లేకుండా...మన చుట్టూ నలుగురు ఆత్మీయులను సంపాదించుకుని... ఆ 'బంధాన్ని' బాధ్యతగా భావించి... 'దాన్ని' కాపాడుకోవడానికి మన వంతు ప్రయత్నం చేస్తే... ఆనందం మన సొంతం అవుతుంది!

అందరూ హాయిగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ.....



Ramu.P



✦ **అర్జున్, కార్టూనిస్టు, న్యూపాల్వంచ.**

**హా**స్యానందం సెప్టెంబర్ సంచికలో ప్రచురించిన 'నిందలు' అంశంతో ప్రచురించిన కార్టూన్లతో పాటు, మిగతా కార్టూన్లు అన్నీ సూపర్! గోపాలకృష్ణగారి బొమ్మలు పత్రికకు మరింత అందాన్ని తెచ్చి పెట్టాయి.

✦ **ఆర్.రత్నప్రభ, అనంతపురం**

**సె**ప్టెంబర్ సంచికలో 'స్మైల్ స్టార్స్' శీర్షికన ప్రచురించిన 'సరసి' గారి కార్టూన్లు చాలా బావున్నాయి. ఇలా ఒకో నెలా మన కార్టూనిస్టుల పరిచయం పరిచయం చేస్తున్న హాస్యానందానికి అభినందనలు. పత్రికని తీర్చి దిద్దుతున్న తీరు చూడ ముచ్చటగా ఉండి, మీ కృషి ప్రస్ఫుటమవుతుంది.

✦ **పి.వి.శ్రీనివాస్ శ్రీలేఖ, సికింద్రాబాద్**

**న**వ్వు లొలికే హాస్యానందం పత్రిక చదవటం మా అదృష్టంగా భావిస్తాం. సెప్టెంబర్-2023 సంచిక ముఖచిత్రం ముద్దులొలికే వినాయకుడితో చూడముచ్చటగా ఉన్నది. అదీ, వినాయకుడే... తన ముఖ చిత్రం ఉన్న హాస్యానందం పత్రిక చదువుతూ కనిపించటం... ఈ ఆలోచన చాలా వినూత్నముగా, కొత్తగా, చక్కగా ఉన్నది. ఎడిటర్ గారికి మరియు మొత్తం పత్రిక బృందానికి మా ధన్యవాదాలు మరియు అభినందనలు. హాట్స్ ఆఫ్! పత్రిక రాగానే 'తెలుగా మజాకా?!' ముందుగా చదువుతాము. చాలా ఆసక్తికరంగా ఉంటుంది. తరువాత అన్ని కార్టూన్లు. ఆ పిమ్మట చిన్న కథలు. 'ద, ధ, థ' లను ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఉపయోగించాలో ఉదాహరణలతో తెలుపగలరు అని కప్పగంతు రామకృష్ణ గారికి మా విజ్ఞప్తి.

✦ **టి.మురళీకృష్ణ, చెన్నై**

**హా**స్యానందం ఆసాంతం ఆరోగ్యకరమైన హాస్యంతో పాటు ఆనందంగా ఉండటానికి 'హాయ్ సానందంగా'లో ఇస్తున్న విషయాలు మాకెంతో ఉపయోగకరంగా ఉంటోంది. ఈనెల ఇచ్చిన విషయంలో 'తప్పునిసరిగా కాకుండా...తప్పులు లేకుండా మన కర్తవ్యాన్ని నెర వేరుద్దాం! మన కోసం మనం పనులు చేద్దాం. చేసే ప్రతి పని ఇష్టంగా చేద్దాం! చేసిన పనికి మంచి ఫలితాన్ని అందుకుందాం!' అని చెప్పిన వాక్యాలు శిరోధార్యం. థ్యాంక్స్! అలాగే 'ముళ్ళపూడి' వారి, మేము చదవని కథలను ప్రచురించి మాకు ఎనలేని మేలు చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు! హాస్యానందం నాలుగు కాలాల పాటు ఈ హాస్యయజ్ఞం కొనసాగించాలని మా ఆశీస్సులు.


**డా॥కె.వి.రమణ, ఐ.ఎ.ఎస్(రి)**
**ఆశీస్సులతో**
**గుదిబండి వెంకట రెడ్డి,**
**హాస్యానందం సౌజన్యంతో**
**నిర్వహిస్తున్న కార్టూన్ పోటీ**



శ్రీ గుదిబండి వెంకట రెడ్డి గారు కార్టూనిస్టులను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో ఈ పోటీ నిర్వహిస్తున్నారు. కార్టూనిస్టు మిత్రులు అందరూ పాల్గొవాలని మా మనవి

**10 బహుమతులు**
**ఒకోక్కటి 1000 రూపాయలు**

**మెమొంటో + సర్టిఫికెట్**

**అంశం ఏదయినా అవచ్చు కానీ నవ్వొచ్చే కార్టూన్లకి ప్రాధాన్యం.**

**బహుమతుల ప్రదానోత్సవ సభ ఫిబ్రవరి 2024 లో హైదరాబాదులో జరుగుతుంది.**

**పోటీలకు వచ్చిన కార్టూన్లతో సావనీర్ విడుదల చేయడమౌతుంది .**

కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ:
డిశంబర్, 10, 2023
ఈ మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను-
hasyanandampoteelu@gmail.com

వివరాలకు :
**9849630637, 9849882783**

ష్... గప్ చుప్... ఎన్నేళ్ళో అడగొద్దు గానీ...

**రూపు చూపక గుండెల్లో దాక్కున్న తెలుగువారి ఆహ్లాద రచయిత**

# మల్లాది వెంకటకృష్ణమూర్తి

మరో పుట్టినరోజు జరుపుకుంటున్నారు.

ఆ విషయం పసిగట్టేసి...

నవంబర్ సంచిక

**మల్లాది వెంకటకృష్ణమూర్తి ప్రత్యేక సంచికగా**

రూపొందిస్తూ పులకించిపోతోంది.

ఈ సంచికలో ఆయన కలం కురిపించిన

నవ్వులతో పాటు... మీ అభినందనలు కూడా ప్రచురిస్తాం!

ఇంకెందుకు ఆలస్యం...

మీరెప్పట్నుంచో ఆయన గురించి అనుకున్నవి

**అక్టోబర్ 15వ తేదీలోగా పంపించండి!**

అందరం కలిసి...

ఈ ప్రత్యేక సంచికలో 'మల్లాది'గారికి

శుభాకాంక్షలు అందిద్దాం!

మీ అభిప్రాయాలను

ఈ మెయిల్‌కి పంపండి!



**hasyanandam.mag@gmail.com**


పాపం...
సుబ్బారావ్

# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు
**ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**




కార్టూన్ ఇష్టులు
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.







కార్టూనిస్ట్
**శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.







**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.



కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.







# తెలుగా మజాకా?!


డాక్టర్ కప్పగంతు రామకృష్ణ
*ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ పాలక మండలి సభ్యులు*
90320 44115


**ఆధునికత పెరిగిన ఇప్పటి తరంలో భాష కూడా ఎన్నో ఆధునిక పోకడలు పోతోంది. దీని వల్ల అర్థాలు మారి అనర్థాలు జరుగుతున్నాయి. తెలుగు మాట్లాడే క్రమంలో జరిగే పొరపాట్లు, వాటివల్ల జరిగే తప్పులు, వాటిని సరిచేసుకోవాల్సిన విధానాలు అందరికీ తెలియజేయాలనే సంకల్పంతో... భాషా చమత్కారాన్ని ఉపయోగిస్తూ చేస్తున్న ప్రయత్నం ఇది.**

**(గత సంచిక తరువాయి)**

**"మా**స్టారూ! నమస్కారం!... ఎలా ఉన్నారు?... ఏమిటి సంగతులు? ఈ మధ్య మరీ నల్లపూస అయిపోయారు..." అంటూ లోపలికి వస్తూనే చొరవగా కుర్చీ లాక్కుని నా పక్కగా కూర్చున్నాడు గోవిందం.

'మెలితిరిగి ఉన్నా నాదే' అంటూ సాగిపోయే ఓ ప్రకటన చూసిన జ్ఞాపకం వెంటనే కలిగింది అతను పోతున్న వంకరలు చూస్తుంటే.

బడికి దసరా సెలవలు ఇవ్వడంతో హడావిడి లేదు. ఇంట్లోనే అలా వాలు కుర్చీలో పడుకుని సేద తీరుతున్నా.

ఇంతలో వంకర గోవిందం మాటలతో ఉలిక్కిపడి లేచా.


"అయ్యో మాస్టారూ! మిమ్మల్ని డిస్టర్బ్ చేసినట్లున్నాను... తమరు హాయిగా రెస్ట్ తీసుకుంటుంటే..." అంటూ ఆపాదమస్తకం మెలికలు తిరుగుతూ మరోసారి వెకిలి పలకరింపు పలికాడు గోవిందం.

'ఈ ఆలోచన నా కొంపలోకి వచ్చి, పీక నులిమిన కోడి అరిచినట్లు అరవకముందు రావాలి...' అనాలని అనిపించినా తమాయించుకుని– "రావయ్యా గోవిందం! కూర్చో" అంటూ ఆహ్వానం పలికాను.

'అసలు నేను నల్లగానే ఉంటాగా. ఇంకా నల్లపూస అయ్యేదేమిటి' అంటూ వంకర గోవిందానికి వంకరగానే సమాధానం చెప్పి, వచ్చిన పనేమిటని అడిగా.

"మాస్టారూ... మీరు మహా స్ట్రిక్ట్ ఆఫీసర్. గొప్ప భాషావేత్త. దేశభక్తులు. ఆదర్శ ఉపాధ్యాయులు. అసలు మీలాంటివాళ్ళు ఊరికి ఒక్కరుంటే చాలు. మీరు నమ్మండి నమ్మకపోండి... దేశం బాగుపడటానికి ఆట్టే ఎక్కువ టైం పట్టదనుకోండి. ఇది మాత్రం నిజం. గుండె మీద చెయ్యేసి చెబుతున్నా..." అంటూ పూర్వకాలం సినిమాల్లో రమణారెడ్డిలాగా గొంతుకు కూర్చున్నట్లు కుర్చీలోకి రెండు కాళ్ళు లాక్కుని కూర్చున్నాడు గోవిందం.

"నిజమేనయ్యా! నాలాంటి వాళ్ళయితే ఊరికి ఒక్కరు కావాలి.




'అమ్మనుడిని అటకెక్కిస్తారా!' సౌజన్యంతో

కానీ, నీలాంటి వాళ్ళు ఊరికి ఒక్కరు కూడా ఉండకుండా ఉంటే చాలు. దేశం ఇంకా తొందరగా బాగుపడుతుంది!" అని మనసులో అనుకుందాం అనుకున్నా... ఆవేదన ఆగక, ఆ నాలుగుమాటలూ బయటకే అనేసా.

రెండు క్షణాల తర్వాత కానీ నా మాటల్లో శ్లేష అర్థం కాలేదు గోవిందానికి. అయినా, నన్నేమీ అనలేక ఇంకోసారి వెకిలి నవ్వు నవ్వుతూ– "మా మాస్టారు భలే చమత్కారి కూడా!" అంటూ

లోపలి బాధ బయటపడకుండా దాచేందుకు ప్రయత్నించాడు.

"ఇంతకీ నేను వచ్చిన పని తమరికి తెలియదు సుమీ!" అంటూ మూతి మూడు అంగుళాలు ముందుకు జాపి ఇంకోసారి వంకర్లు పోయాడు.


"చెప్పవయ్యా!... నువ్వు నీ వంకర మాటలూ..." అని కాస్తంత విసుగ్గానే అన్నా! నిద్ర పాడుచేసాడన్న కోపంతో.

"మరేంలేదు మాస్టారూ!... దసరా పండుగలు జరుగుతున్నాయి కదా! మన వీధిలో వేసిన దసరా పందిట్లో ఈసారి శ్రీకృష్ణ రాయభారం నాటకం వేయిద్దాం అనుకుంటున్నాం. అభినవ ధుర్యోధన జనార్ధనరావు గారు, అభినవ శ్రీకృష్ణ మధుసూధనరావుగారు, అభినవ కిరీటి సుభ్రమణ్యంగారు... తదితర పెద్ద నటుల్ని పిలుస్తున్నాం. మీరు కూడా నాటకానికి..." అంటూ ఇంకా ఏవో అంటున్నాడు కానీ... నా మనసులో వెయ్యి కుంపట్లు రాజేసినంత బాధ కలిగింది.

"ఆగవయ్యా!... ఏం మాట్లాడుతున్నావు? వినలేక పోతున్నా! ఒక్కో మాటా ఒక్కో బాణంలా గుచ్చుకుంటోంది! నువ్వూ నీ తలతిక్క మాటలు....

**రాయభారం** కాదు. **రాయబారం** అనాలి. అలాగే, **ధుర్యోధన** కాదు **దుర్యోధన**... **జనార్ధనరావు** కూడా తప్పు పదమే. **జనార్దనరావు** అనాలి. రాక్షసులను సంహరించే వాడు కాబట్టి జనార్దనుడు అని పేరు వచ్చింది.

అలాగే... **సూదనము** అంటే చంపటం అని అర్థం. **మధు** అనే రాక్షసుడిని చంపిన వాడు కాబట్టి విష్ణుమూర్తి **మధుసూదనుడు** అయ్యాడు. **మధుసూధనుడు** కాదు **మధుసూదనుడు** అని పలకాలి.




**సుభ్రమణ్యం** కాదు... **సుబ్రహ్మణ్యం** అనాలి...

ఏ మాట ఎలా పలకాలో... ఏ మాటకు అర్థం ఏమిటో, ఏ మాట ఎలా రాయాలో తెలియని మీరంతా ఊరికి పెద్దలు... ఊరంతా నీతులు చెబుతారు. మీకే తెలియకపోతే పిల్లలకి ఏం చెబుతారు? ఏం నేర్పిస్తారు?... ఇంకోసారి బడిలో చేరి అక్షరాలు నేర్చుకోండి. బాగుపడతారు..." అంటూ ఇంకా ఏదో చెప్పబోతున్న నన్ను మా 'రత్నం' పట్టి కుదుపుతోంది.

"ఏమండీ!... ఊరుకోండి! గోవిందం గారిని చూడండి... కన్నీరొకటే తక్కువ. మీ కాళ్ళు పట్టుకుని వేలాడుతున్నాడు. వంద లంకణాలు చేసినవాడిలా ఆయన ముఖం పాలిపోయింది. ఇంటికి వచ్చిన పెద్దమనుషితో ఇలాగేనా మాట్లాడేది. ఇక వదిలిపెట్టండి..." అంటూ నా ఆవేశం తగ్గించే ప్రయత్నం చేసింది. కాసేపటికి కుదుటపడ్డా.

మా 'రత్నం' అనుమతితో... అప్పటికే గోవిందం పరారయ్యాడు.

✦✦✦

"మీరేమైనా అనుకోండి... మా 'రత్నం' కాఫీ పెట్టినట్లు ఇంకెవ్వరికీ చేతకాదు. పొద్దున్నే రెండు కప్పులైనా ఆమె చేతి కాఫీ తాగకపోతే నాకు తోచదండీ. దేవతలకు మా 'రత్నం' పెట్టే కాఫీ రుచి తెలియక అమృతం తాగుతున్నారు కానీ... ఒక్క గుటక... ఒక్కటంటే ఒక్క గుటక అలా మా 'రత్నం' కాఫీ తాగితే అమృతం వైపు చూడను కూడా చూడరు. అదో అద్భుతమైన రుచి! మాటల్లో చెప్పలేం...."

ఆపండాపండి...అబ్బాయి గారి మాటలు కోటలు దాటి ఇంకెక్కడికో పోతున్నాయి. పొద్దున్నే ఏమిటీ వికారపు చేష్టలు అంటూ నా వాక్ప్రవాహానికి అడ్డుపడింది 'రత్నం'. ఎదురుగా ఎవరూ లేకపోయినా తెలుగు మాస్టారి ఉపన్యాసం అంత గొప్పగా సాగిపోతోందే. గోడలక్కూడా పాఠాలు, ఉపన్యాసాలు చెబుతున్నారా ఏమిటి?"... అంటూ ముద్దుగా వెక్కిరించింది.

"అబ్బా... ఆపవే..." అంటూ 'రత్నం' నోటికి నా చేతులతో తాళం వేసా.

**(వచ్చే నెల మరికొన్ని తప్పులను సవరిద్దాం!)**


# నవ్వులాట

గాంధీ మనోహర్, 98490 51846

## ఆమె ప్లాన్ సక్సెస్ అయింది.

**ద**మయంతి ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తోంది. ఏవో కారణాల వల్ల ఇన్నాళ్ళూ పెళ్లి చేసుకోకుండా ఉండిపోయింది.

అదే ఆఫీస్‌లో పెళ్లి అయిన వాళ్ళు, దమయంతి పెళ్ళీ చేసుకోకుండా వుండిపోయి, ఏ బాదరబందీలు లేకుండా హ్యాపీగా వుందని...




తోటి ఉద్యోగస్తులు అసూయతో రగిలిపోతూ ఉన్నారన్న విషయం ఆమెకి తెలీదు. వాళ్ళ లాగే దమయంతి కూడా పెళ్లి చేసుకుని పెళ్ళెందుకు చేసుకున్నానని ప్రతి రోజూ రిగ్రేట్ ఫీల్ అవ్వాలని వాళ్ళ మనోరథం.

దమయంతి పని చేస్తున్న ఆఫీసులో నటరాజ్ కూడా ఎంప్లాయే. నటరాజ్ గురించి చెప్పాలంటే ఇతగాడు ఆరునెలల క్రితం... తన భార్యామణి అయిన సరితకి విడాకులు ఇచ్చేసి, ప్రస్తుతానికి 'సోలో బతుకే సో బెటరు' అనే పాలసీలో జీవిస్తూ వున్నాడు.

వన్ ఫైన్ డే ఆఫీస్ క్యాంటిన్‌లో నటరాజ్ తన కొలీగ్ ఓబులేసుతో కలిసి మసాలా టీ తాగుతూ..."నువ్వు మన కొలీగ్ దమయంతిని ఎందుకు పెళ్లి చేసుకోకూడదు?" అని అన్నాడు ఓబులేసు.

భార్యతో విడాకులు తీసుకుని హ్యాపీగా వున్నాడన్న అక్కసుతో... ఓబులేసు ఈ కుట్ర పన్నుతున్నాడని పూర్ ఫెలో నటరాజ్ గ్రహించలేక పోయాడు.

"నన్ను పెళ్లి చేసుకోడానికి దమయంతి ఒప్పుకుంటుందా?" జర సిగ్గుపడుతూ అడిగాడు నటరాజ్.

"ఏం? నీకు ఏం తక్కువ? తన కంటే 9 ఏండ్లు పెద్దవాడివి. అయినా తన కంటే కూడా నువ్వే యంగ్‌గా కనిపిస్తావ్ తెల్సా?" అని... "నువ్వు గమనించలేదేమో... ఆఫీస్‌లో నీ వైపు దమయంతి అదోలా చూస్తూ వుండడం నేను ఎన్నోసార్లు నోటీస్ చేశాను తెలుసా?" అని బీభత్సమైన అబద్ధం చెప్పాడు ఓబులేసు.

ఓబులేసు టిఫిన్ తిన్న బిల్లు కూడా నటరాజే పే చేస్తూ– "నిజమా?..." అని వస్తున్న ఆనందానికి అడ్డుకట్ట వేస్తూ– "దమయంతి కాస్త లావుగా వున్నా, మన లేడీ కొలీగ్స్ అందరి కంటే అందంగా వుంటుంది కదా?" అన్నాడు నటరాజ్.

"ఔను! నువ్వు గానీ దమయంతిని పెళ్లి చేసుకుంటే... నీ అదృష్టానికి మన కొలీగ్స్ అందరూ కుళ్ళుకుని చస్తారు!" అని అంటూ షాప్ వాడి దగ్గర సిగరెట్ పాకెట్ తీసుకున్నాడు ఓబులేసు.

ఓబులేసు కాంప్లిమెంట్‌కు కకావికలమైన నటరాజ్ ఆ సిగరెట్ పాకెట్ క్కూడా డబ్బు తనే పే చేశాడు.

ఆ రోజు నుండి దమయంతి తన భార్య అయినట్టుగా ఊహించుకుంటూ... ఆమెతో అన్యోన్యంగా జీవిస్తున్నట్టు... రోజూ కలలు కంటూ వున్నాడు నటరాజ్.

ఇదిలా వుండగా ఓ సుదినం ఓబులేసు ప్రోత్సాహంతో దమయంతితో పెళ్లి ప్రపోజ్ చేశాడు నటరాజ్.

నటరాజ్ ప్రపోజల్‌కు దమయంతి 'నో' అనలేదు. కానీ తన డిసిషన్ చెప్పడానికి వారం రోజులు టైం కావాలి అని చెప్పింది.


"దమయంతి ఒప్పుకుంటుంది. నిన్ను తప్పకుండా పెళ్లి చేసుకుంటుంది...నువ్వూ దమయంతి భార్యా భర్తలు అవడం గ్యారంటీ!" అని ఓబులేసు పాజిటివ్‌గా ఊదర కొడుతూ వున్నాడు. దాంతో ఓబులేసుకు ఏం కావాలో అది కొనిస్తూ, ఏమి తినాలో అది తినిపిస్తూ వున్నాడు నటరాజ్.

✦ ✦ ✦

నటరాజ్ మాజీ భార్య సరితని దమయంతి వెళ్లి కలిసింది.

"నటరాజ్ నన్ను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాడు... ఆయన ఎలాంటి వాడు?... ఆయనను నేను వివాహం చేసుకుంటే ఏమైనా ప్రాబ్లం ఉంటుందా?! మీరు ఎందుకు డివోర్స్ తీసుకున్నారు?" అని ప్రశ్నల మీద ప్రశ్నలు అడిగింది దమయంతి.

"నటరాజ్ తో విడిపోవడానికి ముమ్మాటికీ కారణం నేనే! తనది ఏ మాత్రం తప్పు లేదు. తనకి విసుమంతా కూడా ఈగో లేదు. ఆయనకు ఆడవాళ్లంటే వల్లమాలిన గౌరవం వుంది. ఇంట్లో అన్ని పనులూ ఆయనే చేసేవాడు. నా బట్టలు ఉతకాల్సి వస్తే నామోషీగా ఫీల్ అయ్యే




వాడు కాదు... ఏ రోజూ కూడా నేను హర్ట్ అయ్యేట్టు చిన్న మాట కూడా అనలేదు. అనుమానం అంటే ఏంటో ఆయనకు తెలీదు... ఆయనకు కోపం రావడం నేను ఏ రోజూ చూళ్ళేదు..." ఇలా ఏకధాటిగా నటరాజ్ గ్రేట్‌నెస్ గురించి చెప్తూ సినిమాల్లో స్టార్ హీరోకు ఇచ్చే ఎలివేషన్ ఇచ్చింది సరిత.

తను పెళ్లి చేసుకోబోయే శ్రీవారి గురించి సాక్షాత్తు సరితే పాజిటివ్ ఫీడ్ బ్యాక్ ఇవ్వడంతో ఆమెకి థాంక్స్ చెప్పి, అక్కడి నుండి హ్యాపీగా వెళ్ళిపోయింది దమయంతి.

ఇంతసేపూ అక్కడేవున్న సరిత అమ్మ–

"ఏంటే... ఆ దిక్కుమాలిన వాడి గురించి ఆ పిల్లతో అంత గొప్పగా చెప్పావ్? అసలు నువ్వు చెప్పిన వాటిల్లో ఒక్క గుణం అయినా వాడిలో ఉన్నాయా?... " అని అడిగింది.

"లేదు!" అంది సరిత.


"మరైతే ఎందుకు అలా చెప్పావ్?"

"నేను చెప్పిన లక్షణాలన్నీ ఆ రోగ్‌లో వున్నాయని నమ్మి, ఈ పిల్ల ఆ నీచుడ్ని పెళ్లి చేసుకుంటుంది... తర్వాత వాడు ఎంత వెధవో తెలుస్తుంది. అప్పుడు ఈ పిల్ల ఫ్రస్ట్రేషన్‌తో వాడికి నరకం చూపిస్తుంది. నా కక్ష తీరాలనే ఆ దుష్టుడి గురించి అలా చెప్పాను!" అని తను అనుభవించిన నరక యాతనను గుర్తుకు తెచ్చుకుంటూ కన్నీళ్లు పెట్టుకుంది సరిత.

✦ ✦ ✦

ఇన్నాళ్ళూ తను పెళ్లి చేసుకోకుండా ఇప్పుడు సకల గుణవంతుడైన నటరాజ్‌ని పెళ్లి చేసుకోబోతున్నందుకు తన అదృష్టానికి తనే పొంగిపోయింది... ఇక ఏ మాత్రం ఆలశ్యం చేయకుండా నటరాజ్ దగ్గరకు వెళ్లి ఎస్ చెప్పాలని నిర్ణయించుకుంది.

✦ ✦ ✦




నటరాజ్, దమయంతిల పెళ్లి గుళ్ళో జరిగింది. ఆ పెళ్లికి కొలీగ్స్ అందరూ హాజరు అయ్యారు.

తమలాగే వీళ్ళు కూడా నరక కూపంలోకి ఎంటర్ అవుతున్నందుకు లోలోన అందరూ సంతోషించారు.

✦ ✦ ✦

నటరాజ్, దమయంతిల పెళ్లి జరిగి వారం రోజులు అయింది. ఈ వారం రోజుల్లో నటరాజ్ గురించి ఆయన మాజీ భార్య సరిత చెప్పిన ఒక్కటంటే ఒక్క లక్షణం కూడా కనిపించకపోవడంతో చెప్పలేనంత డిజప్పాయింట్ అయింది... దమయంతిలో వర్ణించలేనంత నిరాశ చోటు చేసుకుంది.

ఆఫీస్‌లో కనిపించే నటరాజ్‌కు, ఇంట్లో కనిపించే నటరాజ్ బిహేవియర్‌కు చాలా చాలా వ్యత్యాసం కనిపించింది. ఇప్పుడు దమయంతి మీద నటరాజ్‌కు మోజు కూడా తీరిపోయింది. దాంతో తను చేజారిపోయినా 'నో ప్రాబ్లం' అన సిట్యువేషన్‌కు వచ్చేశాడు. దాని మూలంగా రోజూ ఇంట్లో గొడవలు మంచి స్వింగ్‌లో ఉంటున్నాయి.

చివరికి ఓ రోజు ఆఫీసులో అందరిముందు దమయంతి, నటరాజ్ బాగా గొడవ పడ్డారు. ఆ గొడవలో చివరికి నటరాజ్‌ని దమయంతి చెప్పుతో కొట్టింది. ఆ దృశ్యాన్ని ఓ కొలీగ్ వీడియో తీశాడు.

సదరు వీడియో ఎవరో పంపడంతో అది సరిత వాట్సప్‌కి చేరింది. దానిని పదే పదే చూస్తూ సంతృప్తిగా నవ్వుకుంది.

# ముళ్ళపూడి రమణీయ కథలు



అక్షజ్ఞ పబ్లికేషన్స్ సౌజన్యంతో

**సాయంత్రం ఐదున్నరకి సత్యనారాయణా, రాజూ బీచికి బయలు దేరారు.**


**"అందమైన అమ్మాయిల సమూహం వస్తున్నదోయ్!" అన్నాడు ఎప్పుడూ సరదాపడే రాజు.**

**"ఔను చూస్తున్నాం! " అన్నాడు సత్యం. అమ్మాయిలను యధాశక్తి చదువుతూ.**

**ఎత్తుగా విశాలంగా ఉండే రాజు నుదురు మరీ ఎత్తుగా అయ్యింది. అతని నున్నటి క్రాపు మరీ నున్నగా అయ్యింది. అతని ఎర్రటి శరీరం ఇంకొంచెం ఎర్రబడింది.**

సత్యం సిగ్గుపడ్డాడు రాజు పోకడలకి మరీ కుర్రతనం కాకపోతే అమ్మాయిల్ని చూసినప్పుడల్లా అందాన్ని ఎక్కువ చేసుకోవడం ఏమిటని.

"అందరిలోకీ ఆ అమ్మాయి బాగుంది కదూ? ఇందరే కాదులే, ఎందరిలోనైనా ఆ అమ్మాయి బాగుంటుంది." అన్నాడు సత్యం.



ఆ బాగున్న అమ్మాయి, తక్కిన అమ్మాయిలూ దగ్గరగా వచ్చారు. సన్నగా నల్లగా పొడుగ్గా ఉండే సత్యం, – తెల్లగా బంతిపూల రథమల్లె బొద్దుగా ఉన్న ఆ అమ్మాయి బాగా దగ్గరకు వచ్చినా విశ్వరూపం ఎత్త లేదు, మామూలుగా నడిచిపోయాడు.

తెల్లచీర కట్టుకున్న ఆ అమ్మాయి మాత్రం చాలా బాగుంది అనుకున్నాడు. రాజుతో కూడా అన్నాడు.


బీచి దగ్గర కాఫీ తాగుతూ మళ్ళా చెప్పాడు రాజుకి తెల్లచీర కట్టుకున్న అమ్మాయి చాలా బాగుందని.

## సీత

సాధారణంగా అందాన్ని మెచ్చుకోని సత్యం, ఇవాళ ఈ తెల్ల చీర కట్టుకున్న అమ్మాయిని రెండవ మాటు మెచ్చుకోడం చూసి రాజు ముచ్చటపడ్డాడు. ఆ అమ్మాయి మీద సత్యం కవిత్వం చెప్పలేదు కాని అందం అనే మాటకి నిర్వచనం ఆ అమ్మాయి అన్నాడు.

ఇంటికి వెళ్ళినప్పుడు సత్యం మళ్ళా మెచ్చుకున్నాడు. "ఆ అమ్మాయి నవ్వితే ఎంత బాగుంటుంది!"

✦✦✦




కార్నర్‌లో ఉన్న షాపు దగ్గర నిల్చున్నాడు సత్యం. నిన్న చూసిన అందమైన అమ్మాయి షాపులో రిబ్బనులు కొంటున్నది. రెండు నిమిషాల తరువాత ఆ అమ్మాయీ, స్నేహితురాలూ బయటకి వచ్చారు.

ఆ అమ్మాయి ఎందుకో కిలారున నవ్వింది.

రాజు వచ్చాడు. సత్యం భుజంమీద చెయ్యివేసి "ఆ అమ్మాయి నవ్వు హిమమువలె శీతలంగానూ, వెన్నెలవలె తెల్లగానూ, ఆకాశమువలె నిర్మలంగానూ ఉన్నది." అన్నాడు.

పకాలున నవ్వాడు సత్యం.

రోడ్డు దాటబోతున్న ఆ అమ్మాయి ఆగి వెనక్కి చూసింది క్షణంలో సగంసేపు. మిగతా సగం క్షణం సేపూ కంగారుపడింది.

ఉత్తర క్షణంలో మల్లెపూల అంగడివేపు చూసి– “మల్లెపూలు కొనుక్కుందామే!” అన్నది స్నేహితురాలితో.

“పట్టుదారం మీద ముత్యాలు జారినట్లు, ఈ అమ్మాయి సన్నటి స్వరం మీదుగా పెదవులు దాటి మాటలు అవతరిస్తున్నవి.” అన్నాడు సత్యం.

“ఇవాళ ఎన్ని కప్పులు కాఫీ తాగావు?”

“ఏం?”

“కవిత్వం ప్రకోపిస్తున్నది.”

“ఏడిశావులే గాని.... హనుమాన్లూ బీచికి పద!” అన్నాడు సత్యం.

“మా అమ్మావాళ్ళూ నా బారసాల రోజున నాకు రామరాజు అని పేరు పెట్టారట. అందరూ అదే మాట! నువ్వూ అలాగే పిలూ!” అన్నాడు రాజు.

సత్యం నవ్వలేదు. మల్లెపూలు కొనుక్కుని బీచివేపు వెళ్తున్న ఆ అమ్మాయిని చూస్తున్నాడు.


బీచికి వెళ్ళే ట్రాములో ఎక్కారు ఆ అమ్మాయిలు ఇద్దరూ.

రాజు, సత్యం వాళ్ళకి ఎదురుగా కూర్చున్నారు. ఆ అమ్మాయి కిటికీలోంచి

ఈ కథ **‘అక్షజ్ఞ పబ్లికేషన్స్’** వారి **‘భగ్నవీణలూ బాష్పకణాలూ’** పుస్తకంలో ప్రచురించబడినది.
ఈ పుస్తకంలో ‘ముళ్ళపూడి వారి 7 రమణీయ కథలు ఉన్నాయి.
వెల:150 రూపాయలు.
ఈ పుస్తకం కావలసినవారు ఈ నెంబరుకు సంప్రదించండి–
**8341450673**






బయటికి చూస్తున్నది. తల పక్కకు తిప్పి సత్యం జోక్సు కట్ చేశాడు. రాజు యథాశక్తి భూమి బీట వేసేట్లు నవ్వాడు.

ఆ అమ్మాయి తల మాత్రం ఇటు తిప్పలేదు, చలించ లేదు. అలా మెడ పక్కకి తిప్పి, కళ్ళు ఇంకా పక్కకి తిప్పి రోడ్డు మీద బోర్డులు అంత తీక్షణంగా చదివేస్తే దరిమిలాను ఆ అమ్మాయికి మెడ నెప్పి పెట్టడానికి అవకాశాలు లేకపోలేదు అనిపించింది సత్యనారాయణకి.

"రాజూ... ఇది నీకు తెలుసా?"

"ఏది నాకు తెలుసా?"

"మా చుట్టాల అమ్మాయి ఒకర్తి ఉండేది... దానివి పంకజాలవంటి పెద్దకళ్ళు. కాని ఎప్పుడూ ఎటు చూస్తే అటే చూస్తూ ఉండేది. కళ్ళు కదిపేది కాదు... అట్లా ఉండగా ఏమ యిందో తెలుసా?"

"ఏమి అయిందో తెలియదు!"

"కొన్నాళ్ళలో అంత చక్కని పెద్దకళ్ళూ చింతా కులంత చిన్నవయి పోయాయి."

ఆ అమ్మాయి మెడ మాత్రం పక్కకి తిప్ప లేదు. నవ్వలేదు. భ్రుకుటి ముడిచి కేంద్రీకృత దృష్టితో చూచిన సత్యానికి... ఆ అమ్మాయి ముఖంలో ఏ చలనమూ కనిపించలేదు– అధమం చిరునవ్వు ఛాయలు కూడా!

ఎదురుగా వున్న రెండో అమ్మాయి మాత్రం పెదిమలు బిగించి నవ్వు ఆపుకుంది.

శాంథోమ్ బీచి దగ్గర ట్రాము దిగి, వెంటనే రిక్షా ఎక్కి వాళ్ళు హాస్టలుకి వెళ్ళారు.

బీచిలో కాస్సేపు నిశ్శబ్దంగా కూర్చుని సిగ రెట్టు కాల్చాడు సత్యం.

''ఆ అమ్మాయి నిజంగా అందంగా ఉందోయ్!" అన్నాడు రాజు.

"అందమే కాదు... ఆ అమ్మాయిది సూది వంటి సూక్ష్మబుద్ధి. చాలా తెలివైనది, దూర దృష్టి వుంది... సంపూర్ణమైన స్త్రీత్వం పొందింది... రాజూ 'డిగ్నిటీ' అనే మాటకి పూర్తి నిర్వచనం ఆ అమ్మాయికి తెలుసును."

"ఔను, నిండుకుండ తొణకదు!" అన్నాడు రాజు.

"ఏమో, పైన బుడగలు ఉన్నా తొణకదు."

"బుడగే వుంటే కొంచెం సేపేగా."

"ఏడిశావు కవిత్వం చదవకు."

"ఆ అమ్మాయి ఎవరో!"


"అలా ఆశ్చర్యపడుతూ ఉండు... ఆకలిగా ఉంది. నేను ఇంటికి వెళ్తా."

✦✦✦

తిరిగి ఆదివారం వచ్చేలోగా ఆ అందమైన అమ్మాయిని ఆరుసార్లు చూశాడు సత్యనారా యణ. ఈ ఆరుసార్లలోనూ దాదాపు మూడు సార్లు ఒంటరిగా కనపడింది ఆ అమ్మాయి. పలకరించి మాట్లాడుదాం అనుకున్నాడు సత్యం. కాని, ఏమని మాట్లాడుతాడు?... ఆ అమ్మాయి చూస్తే 'హౌటు షో డిగ్నిటీ' అనే పుస్తకం నిత్యపారాయణ చేస్తున్నట్లుంది.

జవాబివ్వకపోతే... లోకల్ రోమియోల తొందర, తాపత్రయం చూసి తను ఎన్నిసార్లో నవ్వుకున్నాడు. 'వీళ్ళు బొత్తిగా పసివాళ్ళు, డిగ్నిటీ తెలీదు' అని.

అసలు చదువు సంస్కారం కల ఒక అమ్మా యిని పలకరించి మాట్లాడడానికి... భయం ఎందుకు? ఎన్ని ప్రశ్నలకి జవాబు చెప్పుకో వాలో, పరస్పరం వాళ్ళకింత భయం ఏహ్యత ఎందుకు కలగాలి? అమ్మాయి నవ్వు చూసి అబ్బాయీ, అబ్బాయి చొరవ చూసి అమ్మాయి తొందరపడి, పరస్పరం అంచనాలు వేసి



విలువలు కట్టి, అపోహలు ఏర్పరచుకున్నారంటే అది వాళ్ళ తప్పు కాదు. చుట్టూ వున్న గాలీ, నీరు, మనుష్యులూ వాళ్ళ కుసంస్కారాల ఫలితం!

సత్యానికి నవ్వొచ్చింది.


తను సమాజం యొక్క సంస్కారం గురించి ఇంత హఠాత్తుగా ఇవాళ ఆలోచించడం సిల్లీగా కనపడ్డది. తన దాకా వస్తేకాని తెలీదు అని సామెత చెప్పాడు ఒకాయన. బహుశా ఆయన దాకా వచ్చాక ఆయన ఈ సామెత చెప్పి వుంటాడు.

మొత్తానికి దక్షిణ హిందూదేశపు భావి పౌరులు అయిన యువకులు అందరిలాగానే సత్యం కూడా ఈ అమ్మాయితో మాట్లాడి, ఆమె పేరు, ఆమె ఏం చదువుతున్నదీ అడిగి తెలుసుకోటానికి భయపడ్డాడు. కాకపోతే జంకాడు. లేకపోతే సందేహించాడు. పుస్తకాలలో ప్రవహించే వాక్యాలకి, జీవితంలో తూచి అనవలసిన మాటలకీ, తెలుపుకీ, నలుపుకి ఉన్నంత తేడా వుంది.....'నేను నిన్ను ప్రేమిస్తున్నా. నా హృదయం నీకు అర్పిస్తున్నా' అని మీరు ప్రేయసి వేపు చూస్తూ అనగలరూ!

అందుచేత ఆదివారంలోగా సత్యం ఆ అమ్మాయిని చూసిన ఆరు సార్లలోనూ అధమం ఒక్కసారి అయినా పలకరించలేదు... ఆ అమ్మాయి అంతకన్నా తొణకలేదు.

నవ్వుకొమ్మచ్చి






తనలాగే ఆ అమ్మాయికి కూడా ఇంత విచక్షణ తెలిసినా, ఆమె కూడా అందరితో పాటుగానే ప్రవర్తిస్తుంది. ప్రవాహంలో కలిసిపోతుంది. ఎందుకు అంటే అది మనుష్యుల మీద ప్రేమ దేవత శాపం. ఇలా అనుకోవడం ఒక ఓదార్పు. యుగాల నాటి అనాగరిక మానవుడికీ, దివి నుంచి దిగిన పాపికీ సంస్కారం తెలీదు. మనసులో ప్రేమపొంగినా, అసహ్యం పుట్టినా తక్షణం వెల్లడిస్తారు! ఏడ్చి... కొట్టి... కరిచీ... సంస్కారం పొంది మనస్తత్వాల రహస్యాలు ఊహించగల మనం మన మనసులని దాచేసుకుంటాం. మన మనస్సులో భావాలు దాచుకుని, వ్యతిరేకమైనవి చెప్పటానికీ, మోసం చెయ్యటానికీ... అబద్ధం చెప్పడానికి... మనం 'భాష' ని సృష్టించాం. ఎదుటివాడికి నీ మీద ఇష్టమని నువ్వు తెలుసుకుని ఆనందిస్తూ, నీ ఇష్టాఇష్టాలు నీలోనే దాచుకుని వాడి ఆవేదన చూసి ఉపేక్షించగల నిన్ను శాడిస్టు అన్న వాణ్ణి నువ్వు సినిక్ అంటావు. సామెత చెప్పినట్లు తనదాకా వచ్చింది కాబట్టి ఆంతర్యాలు ముసుగులు తొలగించి నగ్నీకృతం చెయ్యడానికి నిశ్చయించాడు సత్యం.


లోకాన్ని మరమ్మత్తు చెయ్యడం గురించి పుస్తకాల్లో చదివాడు. తనని మరమ్మత్తు చేసుకోటం తన దగ్గిరే చదువు కుంటాడు.

ఆదివారం సాయంకాలం అమ్మాయిల కాలేజీలో కార్నివాల్‌కి వెళ్ళాడు సత్యం. రాజు గేటు దగ్గిర కనపడ్డాడు. లోపల పది వేలమంది సత్యాలున్నారు. పదివేలమంది అందమైన అమ్మాయిలు ఉన్నారు... దీపాలు ఉన్నవి... హంగామా ఉంది... ఆనందం ఉంది! విద్యుద్దీపాల కాంతివలె సంస్కారం కుంభవృష్టిగా కురుస్తుంది... ప్రవహిస్తుంది.

"ఏమిటి సత్యం. ఈ గూడకట్టూ నువ్వూను" అన్నాడు గార్డెన్ మధ్య నించున్న రాజు.

"సింపుల్‌గా ఉంటుందని!"

"సింపుల్‌గా ఉండటమే ఒక పోజు..." అన్నాడు ఒక శోభనాద్రి.



## శ్రీ జి.సత్యనారాయణ, శ్రీగుదిబండి వెంకటరెడ్డి గార్లకు
## అక్కినేని నాగేశ్వరరావు అంతర్జాతీయ పురస్కారం!





డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా– హాస్యానందానికి అత్యంత ఆప్తులయిన 'సత్కళాభారతి' **శ్రీ జి.సత్యనారాయణ,** 'జి.వి.ఆర్.కల్చరల్ ఫౌండేషన్' **శ్రీగుదిబండి వెంకటరెడ్డి** గార్లకు, **అక్కినేని నాగేశ్వరరావు అంతర్జాతీయ పురస్కారం,** అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు అందజేశారు.

సెప్టెంబర్,17న హైదరాబాద్, రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటులు శ్రీమురళీమోహన్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఇరువురూ అందుకున్నారు.

ఈ సభలో ముఖ్య అతిథులుగా శ్రీమతి నాగసుశీల, నటులు శ్రీ సుశాంత్ పాల్గొన్నారు.

"రేటెంత?"

"ఆ?"

"నీ విట్టుకు రేటెంతా అంటున్నా!"

"విట్టుకాదు... సూక్తి! సూక్తి ఒక్కింటికి ఒక సిగరెట్ ఛార్జి!"

ఇద్దరూ సిగరెట్ అంటించారు.

కార్నివాల్ చూస్తూ తిరగసాగారు.

హఠాత్తుగా... ఆ అమ్మాయి కనపడింది స్నేహితురాలితో. ఇంతవరకూ కార్నివాల్ ఎక్కడి నించి చూడాలో నిర్ణయించుకోలేని సత్యానికి సరి అయిన మార్గం దొరికింది...ఆ అమ్మాయి అడుగు జాడలే.

రౌలెట్ బల్ల దగ్గర ఆగారు ఆ అమ్మాయిలు. దాని పేరు వీల్ ఆఫ్ ఫార్ట్యూన్.

"సుమతీ! తొరగా రావే!" అన్నది ఎవరో అమ్మాయి దూరంనించి.

"రావే పోదాం!..." అంటూ ఈ అమ్మాయి స్నేహితురాలి చెయ్యి పట్టుకుని బయలుదేరింది.

"అమ్మయ్య! పేరు తెలిసింది. ఈ పిల్లపేరు సుమతి!" అన్నాడు సత్యం.

✦✦✦

మర్నాడు ఉదయం తొమ్మిదిలోగా అనేక మంది పరిచితులని కలుసుకుని, 'సుమతి' అనే అమ్మాయి ఆడపిల్లల కాలేజిలో బి.యే. మొదటి సంవత్సరం చదువుతున్నదని తెలుసుకున్నాడు సత్యనారాయణ. సాయంత్రం వరకు చాలా జాగ్రత్తగా ఆలోచించి, చివరికి సుమతికి ఉత్తరం రాయడానికి నిర్ణయించాడు.


ప్రేమలేఖ కాదు... ఎంత మాత్రం కాదు! బొత్తిగా కాదు... కేవలం పరిచయం కోరుతూ ఆ రాత్రి ఉత్తరం రాశాడు హాస్టలుకి.

అపార్థాలకు, చిరాకులకు, పరాకులకు అవకాశాలు లేకుండా... సవ్యంగా సంస్కారంగా రాశాడు.

ఆ అమ్మాయిని తాను చాలాసార్లు చూశాడు అనీ, తనని కూడా ఆ అమ్మాయి చూసిందనీ సూచించి, ఆమెతో మాట్లాడాలని తాను ఆశిస్తున్నాననీ అభ్యంతరం లేకపోతే హాస్టలు వద్ద కాని, బీచ్ వద్ద కాని తాను కలుసుకొని మాట్లాడతానని అతడు రాసిన లేఖ సారాంశం.

తరువాత ముప్ఫయి రోజులలో సత్యం సుమతికి పదిహేను ఉత్తరాలు రాశాడు. ప్రతి ఉత్తరం చిన్నదిగా ఉండేది. బాధ తెలిసిన భాషలో భాష తెలిసిన బాధతో ఉండేవి. ఆ అమ్మాయి ఆ వాక్యాలు పైకి చదివితే ఆమె లేత పెదవుల మీదుగా రావడానికి అర్హత కలిగిన అందమైన మాటలు ఊహించి రాశాడు. ఆమె ఫలానా ఐస్‌క్రీం పార్లర్లో ఐస్ క్రీం తింటూ ఉండగా తాను ఆమెని చూడడం ఆమె చూసి ఉండవచ్చు. ఆ ఫలానా పార్లరుకు ఫలానా రోజున సాయంత్రం వస్తే తాను సంతోషిస్తాను అని రాసేవాడు. కాకపోతే బీచి కాంటీను దగ్గరేనా సరే అన్నాడు. కావలిస్తే తన స్నేహితురాలిని వెంటబెట్టుకుని రావచ్చు అని సూచించాడు... ఈ శతాబ్దంలో వచ్చిన కవిత్వాల అందం యావత్తూ పుణికి పుచ్చుకున్న అందమైన వాక్యాలు రాసేవాడు.

కాని అతను సూచించిన చోటుకి కోరిన నాడు, చెప్పిన టైముకి ఆమె రాలేదు. అతడు ఎదురు చూడని క్షణాన హఠాత్తుగా అవతరించేది... అదృశ్యమయ్యేది.



ఈ ఉత్తరాలు రాయడం ప్రారంభించిన తరువాత సత్యం కూడా డిగ్నిటీలో ప్రాథమిక సిద్ధాంతాలు అమలు పరిచాడు.

ఆ అమ్మాయి రోజూ కనబడుతూనే ఉంది.

ట్రాములో, బస్సులో బీచిలో, ఐస్‌క్రీం పార్లర్– హాస్టలు గేటు మలుపులో.

ఇప్పుడు సత్యం ఆమెకి ఎదురైనపుడు అల్లరి చేయడు. ఆమె దృష్టిని ఆకర్షించ ప్రయత్నించడం, గట్టిగా జోక్సు కట్ చెయ్యడం మానేశాడు. అసలు ఆమె కనబడగానే ఆమెని తప్ప మిగతా ప్రపంచాన్ని అంతా చూసేవాడు. చాలా మంచివాడిలాగ, ఆమె ఉనికి తెలియనివాడిలాగ ఎటో చూస్తూ వెళ్ళిపోయేవాడు.

అతనికి ఒకటే ధైర్యం.

తను ఉత్తరాలు రాస్తున్నాడు. తను చెప్పుకోవలసినవి అవి చెబుతున్నవి... ఇష్టపడి ఆ అమ్మాయి ఇంటర్వ్యూ ఇస్తే తరువాత తను చెప్పుకుంటాడు.

ఆ అమ్మాయి కూడా అతను ఎదురైనపుడు చాలా మామూలుగా, నిశ్చలంగా వెళ్ళేది.


ప్రతి ఉత్తరంలోనూ ఆ అమ్మాయి నవ్వూ, ఆమె చలనం, విన్యాసం తనలో రేకెత్తించిన అనుభూతిని అక్షరాలలో నింపి పంపేవాడు.

రాజు ఒక మాటు అపశ్రుతి పలకడానికి ప్రయత్నించాడు... పక్షుల పాటలు నీ కోసం కాదు వాటి కోసం... కాని నువ్వు అవి విని అనుభూతి పొందుతావు. అమ్మాయి చిరునవ్వూ అంతే!... నవ్వులన్నీ నా కోసమే అని ఎవడి

## ఈ నెల 'దినం'

ఇంటర్నేషనల్ నాన్ వయెలెన్స్ డే -అక్టోబర్,2






మటుకు వాడే అనుకుంటే పక్షులన్నీ పాటలు ఆపేయవలసివస్తుంది అని.

సత్యం నవ్వాడు "నీకు తెలీదు లేవోయ్!" అంటూ.

ఇరవై అయిదు ఉత్తరాలు రాశాక ఒక చిన్న సంఘటన సంభవించింది.

లజ్‌లో ఆ అమ్మాయి బస్సు ఎక్కింది.

తనూ ఎక్కాడు కుర్రాడిలాగ. లాయిడ్స్ రోడ్డు దగ్గర ఆమె దిగి ఒక ఇంట్లోకి వెళ్ళింది.

హఠాత్తుగా ఒక ఆలోచన మెరిసిన ఫలితంగా తక్షణం టాక్సీ ఎక్కి ఇంటికి వెళ్ళాడు.

షెడ్డులో కారుతీసుకుని మళ్ళీ వచ్చాడు.

బస్సు ఆగేచోట పక్కగా ఆపి కూర్చున్నాడు.

ఆరు సిగరెట్లు, అరవై వేల ఆలోచనలూ... ఆ అమ్మాయి రోడ్డు మలుపు తిరగడం చూసి కారు స్టార్టుచేసి పక్క వీధులంట తిరిగి అటు నించి వచ్చాడు. ఆమె దగ్గర కారు ఆపాడు.

తను అప్పుడే ఆమెని చూచినట్లు.

"హలో!... మీరు కాలేజీకేనా?"

అవునన్నది ఆ అమ్మాయి.

"అభ్యంతరం లేకపోతే కారులో ఎక్కండి. అక్కడ డ్రాప్ చేస్తాను!"

సందేహించి– "అక్కరలేదండి, థేంక్సు!"

"ఫరవాలేదు రావచ్చును!" అన్నాడు సత్యం కొంచెం తలవంచుకుని.

"అబ్బే వద్దండి బస్సులో వెళ్తా!"

ఒంటరిగా వెళ్ళిపోయాడు సత్యం.


✦✦✦

సాయంత్రం రాజు తీర్పు చెప్పాడు–

"ఆ అమ్మాయిది తప్పు కాదు. నీ తప్పుకాదు. నీ పర్సనాలిటీ... నీ అంతర్యాలకు తగినట్టు ఉండదు. నువ్వు రాసే ఉత్తరాలు చదివి నీ మొహం చూస్తే నమ్మరు నిన్ను!"

రాత్రి తొమ్మిదింటికి దేగ తరిమిన పావురం లాగ పరుగెత్తుక వచ్చాడు రాజు.

"సత్యం! పొద్దున ఆ అమ్మాయి కారెక్కక



పోవటం ఆమె తప్పూ కాదు, నీ తప్పూ కాదు. మన పొరపాటు."

"ఏమిటి నువ్వనేది?"

"సుమతి పేరు సీత!"

"ఆఁ?!..."

"సీతని సుమతీ అంటే పలుకుతుందా?"

"నిజమే!"

"అక్షరాలా...ఇప్పుడే తెలిసింది... మా అత్తయ్య కూతురు మీ ఏంజెలూ వచ్చారు ఇందాక. నువ్వు ఇంటికి వెళ్ళగానే షాపింగ్ చేసుకొని ఏంజెలు బస్సెక్కి వెళ్ళిపోయింది. సుగుణని పలకరించాను. ఇంటిదాకా వచ్చిందిలే. షాంగ్రిలానించి ఏంజెల్తో కలిసి వచ్చిందట 'సుమతి నీకు ఫ్రెండా' అన్నా.

'సుమతి కాదు. దీని పేరు సీత' అంది. ఆశ్చర్యపడ్డాను. 'ఏవిటి బావా! విశేషా.' లంది కనుబొమలెగ రేస్తూ. 'అదే... అదే... సీత పేరు సుమతి అనుకున్నాను" అన్నా.

"కాదు సీత పేరు సీతే! సుమతి పేరు సుమతే! పోతే సీత హాస్టల్లో ఉంది. సుమతి అడయారులో వాళ్ళమ్మా నాన్నా అక్కచెల్లెళ్ళతో ఉంది!" అని చెప్పింది.

సత్యం గుండె ఝల్లుమంది.

"అయితే మన ఉత్తరాలు ముప్పయీ ...యు మీన్... లెటర్సు... ఐ మీన్..."

రాజు సుస్పష్టమైన తెలుగులో వాక్యీకరించాడు.

"అవును." సీత అనుకుంటూ నువ్వు రాసిన ఉత్తరాలు సుమతికి వెళ్ళాయి... ఆ సుమతి ఎవరో నీ ఉత్తరాలు చదువుకుని... ఏమయిపోతుందో... వెండి తెరమీద చూడాల్సిన విషయం. పోతే, సీత నిన్ను గురించి ఏమీ అనుకోటం లేదు. నీ ఉత్తరం ఒక్కటీ ఆమె పేర వెళ్ళలేదు కనుక. బంగారు తండ్రిలా తల వంచుకుని పోతున్నావు. అందువల్ల ఇప్పుడు సీత దృష్టిలో నువ్వు ఎవరు? బాటసారివి... శ్లోకం చదువు? 'సుమతీ సుందరి! ప్రీత్యర్థం నమస్కారం సమర్పణమ్!"

ఆ రాత్రి అనిర్వచనీయమైన వైరుధ్య అనుభూతుల సంఘర్షణల మధ్య తుపాను గాలిలో రావి ఆకువలె రెపరెపలాడే గుండెలతో సత్యం సీతకి మొదటి ఉత్తరం రాశాడు.

చాలా పెద్ద ఉత్తరం!

"నిన్న కారులో ఎక్కనందుకు మిమ్మల్ని ఇప్పుడు అభినందిస్తున్నాను. మీ పేరు సుమతి అనుకుని ముప్ఫై ఉత్తరాలు రాశాను. అవి మీకే చేరినవన్న అభిప్రాయంతో 'వన్ వే ట్రాఫిక్' పరిచయం ఉంది అన్న ఉద్దేశంతో మీకు నేను నిన్న కారు మీద లిఫ్టు ఆఫర్ చేశాను. అంతే కాని అపరిచితులందరినీ కారులో ఎక్కమని అడిగే అలవాటు నాకు ఎన్నడూ లేదు... ఈ పొరపాటు అర్థం చేసుకోమని కోరుతున్నాను. దయచేసి రేపు ఐస్ క్రీం పార్లర్‌కి సాయంత్రం ఐదు గంటలకి వస్తే మీకు వివరిస్తాను!" ఇదీ ఆ లేఖ సారాంశం.

మర్నాడు సాయంత్రం... సీత పార్లర్‌కి వచ్చింది. కానీ చాలామంది స్నేహితురాళ్ళతో ఉంది.


సత్యం పలకరించలేదు.


రోజులు దొర్లుతున్నాయి. రోడ్లు అరుగుతున్నాయి.


సీత కనబడుతూనే ఉంది. ఎప్పుడూ ఒక ఊర్మిళ, ఒక మాండవిక, శ్రుతకీర్తి కూడా ఉంటారు. ఎన్నో అపాయింటుమెంట్లు నిర్ణయించాడు. సత్యం సీతకి రాసిన ఉత్తరాలలో ఆయా చోట్లకి వచ్చేది. కాని అతను చెప్పిన రోజుకాదు. కోరిన టైముకి కాదు హఠాత్తుగా కనపడేది.

కిలారున నవ్వు నవ్వుతూ వెళ్ళి పోయేది.

సీతకి ఉన్న చీరలు మొత్తం ఎన్నిరకాలో






అతనికి కంఠతా... అన్నీ చాలా సింపుల్‌గా, ఆడంబర రహితంగా ఉంటాయి. అందుకే హఠాత్తుగా ఒకనాటి నుంచి ఆమె జార్జెట్టు రంగుల చీరెలు కట్టడంతో చివుక్కుమంది అతని మనసు. ఆమె స్వచ్ఛమైన అందానికి ఈ ఆడంబరాలు ఒక అపశ్రుతి అనుకున్నాడు. రాజుకి చెప్పాడు.

"నీకేం మధ్య?" అన్నాడు.

"అహః... ఐమీన్ ఎందుచేతో ఈ షోకులు ఆ సీతకి తగవేమోననిపిస్తున్నది!" అన్నాడు సత్యం.


"ఇష్టం లేదా నీకు?"

"అలా అని కాదనుకో... ఏమిటో అంత మంచి అమ్మాయి ఇలా అయిపోయిందని... బాధ! చిరాకు!!"

"సత్యం! నీకు పొసెసివ్ ఇన్‌స్టింక్టు బయలు దేరుతున్నదోయ్!" అన్నాడు రాజు.

సత్యం ఉత్తరం రాశాడు.

"సీతా! నాకు మతిపోతున్నది. రేపు సాయం కాలం పార్లర్‌కి తప్పకుండా రావాలి... ఇది ఆఖరి ఉత్తరం... నువ్వు వస్తావు అని నమ్ము తున్నాను. నువ్వు వచ్చి రేపు నాతో మాట్లాడక పోయినా... అథవా నేను కోరిన టైముకి ఆ ఛాయలకి వస్తే చాలు. నేను సంతోషిస్తాను. నీకు వీలున్నప్పుడే మాట్లాడవచ్చు. సీతా! నేను నీకు ఎంతో గౌరవమైన స్థానాన్ని ఇస్తున్నాను. నిన్ను ఉద్ధరించడానికని చెప్పటంలేదు. నిజం! పోతే 'అసలు నీకు ఎందుకు ఇంత పట్టుదల?' అని నువ్వు అడిగితే నేను ఏం చెప్పలేను. ఏం మాట్లాడుతావు అంటే ఏమో! కాని ఒక్కటి బాగా తెలుసు. నీతో మాట్లాడాలని నిన్ను జీవి తాంతం ఆరాధించుకునే అదృష్టం పొందాలి అని దీనికి 'ప్లేటోనిక్ లవ్' అని పేరు పెట్టవద్దు. అలా అని నిన్ను పొసెస్ చేయాలి అని ఆశ లేదు... ఏమిటో సీతా! నాకేం తెలీదు. నీతో మాట్లాడాలి అంతే!... నీ పరిచయం కావాలి. అథమం హలో! అని పలకరించే పరిచయం. నేను నీతో మాట్లాడాక నీకు ఇష్టమైతే నువ్వు ఇంకోసారి కనపడ్డప్పుడు మాట్లాడవచ్చు... అసహ్యమైతే చీదరించుకోవచ్చు. కాని ఒక్కసారి మాట్లాడి నా బాధ వెళ్ళబోసుకొనే అవకాశం మాత్రం ఇయ్యి. ఇదే నా వినతి!"




సీత మర్నాడు అసలు కనపడలేదు.


ఆ రాత్రి సత్యం సీతకి ఇంకొక తుదిలేఖ వ్రాశాడు.

"సీతా! ఇది రెండో తుది లేఖ.

నవ్వొద్దు... ఇది నిజంగా ఆఖరు ఉత్తరం. నువ్వు రేపైనా తప్పకుండా నా వినతి మన్ని స్తావు అని ఆశిస్తున్నాను. నువ్వు నిర్లక్ష్యం చేస్తే, మోసం చేస్తే నేను పడే బాధ మితి దాటుతుంది. బహుశా మతిపోయి సదసద్వివేచక్షణ సన్నగిల్లు తుంది... నీ స్నేహితురాలు ఒకామె నాకు బాగా తెలుసు. ఆ అమ్మాయికి నా కథ చెప్పి నా సంగతి నీకు వ్యక్తిగతంగా చెప్పమని... ఆమెని కోరవలసి వస్తుంది. నిన్న నువ్వు లజ్ షాపులో స్నో కొనుక్కుని బయటికి వస్తూ, నన్ను చూసి

నీతో ఉన్న స్నేహితురాలితో ఏదో చెప్పి పకాలున నవ్వావు. నీతో ఉన్న ఆ ఊర్మిళ ఎవరో కాని ఆమె కూడ నవ్వింది. నువ్వు ఎందుకు నవ్వావో ఆమెతో నా గురించి ఏం చెప్పావో ఊహించి అంచనాలు వెయ్యదల్చుకోలేదు... నీమీద పూర్తి విశ్వాసం ఉంది. అనుకుంటున్నాను... కాని నా విషయం నీ ఫ్రండ్సుకి చెప్పటం మంచిది కాదు. కాని నువ్వు ఆ పని చేశావు గనక, నేనూ అంతే చెయ్యబోతున్నాను.

రేపు నువ్వు కనపడకపోతే నీ స్నేహితురాలితో చెప్తాను. ఆమె నా తరఫున నీతో మాట్లాడుతుంది. రేపు నువ్వు పార్లరుకి వస్తే ఏ గొడవా ఉండదు!"




మధ్యాహ్నం పోస్టాఫీసుకి వెళ్ళి ఉత్తరం రాస్తున్నాడు సత్యం పోస్టువారు వుంచిన బల్లమీద ఆనుకుని.

సీత వచ్చింది. తనకి ఎదురుగా నించుని తలవంచుకుని ఉత్తరం రాస్తూంది. సత్యం కొంచెం ఆగి వెనక్కి చూశాడు. కొద్ది దూరంలో నించున్న ఇద్దరు సత్యభాములు తనని పూర్తిగా చదువుతున్నారు అనిపించింది.

తల వంచుకుని ఉత్తరం పూర్తి చేసి వెళ్ళిపోయాడు.

సాయంత్రం 5 గంటలకి ఐస్‌క్రీం పార్లర్‌కి వచ్చింది సీత. కాని కూడా చెలికత్తెలు ఉన్నారు.

సత్యం లోపలికి వెళ్ళాడు... నిశ్చలంగా కూర్చుని కాఫీ తాగుతున్నది సీత. ఇతని వేపు చూడలేదు.

చెలికత్తెలు మాత్రం మాటలు ఆపేశారు.

కాఫీలు పూర్తి చేసుకుని వాళ్ళు బీచికి వెళ్ళారు. తనకి చెలికాడు దగ్గర లేకపోవడం లోటు అనిపించింది సత్యానికి!

గబగబా నాలుగు వీధులు నడిచి రాజు ఇంటికి వెళ్ళాడు.

తిరిగి బీచికి వచ్చేసరికి ఆరున్నర అయింది.

చీకటి పడుతూంది. మెయిన్ రోడ్డు దాటి బీచి రోడ్డు ప్రవేశించేసరికి సీత ఎదురుగా వస్తున్నది. కూడా ఒక్క ఊర్మిళే ఉంది.

బాగా దగ్గరకు వచ్చాక సీత కొంచెం తటపటాయించింది ఆగి.

ఇది చూసిన సత్యం సందేహిస్తూ ఆగాడు.

అందంగా, అమాయకంగా, మెత్తగా, సున్నితంగా సంస్కారంగా స్టయిలిష్‌గా అడిగింది సీత– "మిష్టర్ సత్యం మీరేనా అండి?"

అసలు ఈ అమ్మాయితో ఎట్లా మాటలు మొదలు పెట్టాలా అన్నది పెద్ద సమస్య సత్యానికి. ఈ సమస్య ఈ క్షణాన ఇంత సునాయాసంగా పరిష్కరించబడింది, ఈ హఠాత్ ప్రశ్నతో కథ ఈ విధంగా జరుగుతుందని ఎరగని సత్యం కంగారుపడ్డాడు కొంచెం.

"ఔనండి!" అన్నాడు చివరికి.

"మీతో కొంచెం మాట్లాడాలి... ఈ పక్కకి రండి!" అన్నది సీత.

రాజు తిన్నగా బీచి వేపు నడిచాడు.

ఊర్మిళ రోడ్డు దాటి ఇంకో శ్రుతకీర్తితో మాట్లాడుతూ నించుంది.

మెడలో ఒంటిపేట గొలుసు పళ్ళకింద నొక్కిపట్టి కనురెప్పలు వాల్చి, చర్చి గోడకి చేరబడి గోడమీద నీడలో నిలబడింది సీత. సత్యం ఆమె ఎదురుగా అవక తవకగా... అపభ్రంశంగా నించున్నాడు తప్పు చేసిన కుర్రాడు తల్లి ఎదుట నించున్నట్టు.

సీత చేతిలో నలిగిన ఉత్తరం ఉంది.


అది సత్యం రాసినది.

"ఈ ఉత్తరం....."

సత్యం మాట్లాడలేదు.

"మీరు ఇలా ఉత్తరాలు రాస్తే, ఇవి హాస్టలు అధికారులు చూస్తే మా నడతని సస్పెక్టు చేస్తారండి."

సత్యం కొంచెం స్థిమితపడ్డాడు.



"సారీ... కాని మీరు నేను అడిగిన అవకాశం ఇచ్చి ఉంటే అన్ని ఉత్తరాలు రాయక పోదును!" అన్నాడు.

"మీరు ఇన్ని రాయకపోతే నేను ఇవాళ మీతో మాట్లాడకపోదునండి...సరే ఇప్పుడు చెప్పండి మీరు చెప్పదలచుకున్నదేదో."

"అదెలాగండి? ఇప్పుడు ఇక్కడ నించున్న పాటున నేనేం మాట్లాడగలనండి?!... మీరు రేపుగానీ....."

"సారీ, ఇంకోమాటు కలుసుకుందికి వీల్లేదండి!" అంది సీత కటువుగా.

"మీరు అట్లా అంటే ఎలాచెప్పండి? ఇలా రోడ్డుమీద నిలబడి..."

సీత కొంచెం మెత్తబడింది.

"అబ్బే! మళ్ళా రేపు ఇంకోమాటూ... కలుసుకుందికి వీలుండదేమోనండి."

సత్యానికి తెలుసు ఆమెకి నిజంగా రావాలనే ఉందని... తను ఇంకో మెట్టు కిందకి దిగాడు.

"అబ్బే! రేపే అని అనటం లేదండి. మీకు వీలు ఉన్నప్పుడు ఎప్పుడేనా సరే... అసలు నేను మిమ్మల్ని పలకరించే అవకాశం కోసం ఎదురు చూస్తున్నాను. కాని ఎప్పుడూ మీతో మీ ఫ్రెండ్సు ఉంటారు... అదృష్టవశాన ఇవాళ మీరే ఈ ప్రసక్తి చేశారు!" అన్నాడు.

"అహఁ! అది కాదులెండి ... మీరు ఎవరో అమ్మాయికి చెపుతాను అని ఆ అమ్మాయి నీతో మాట్లాడుతుందనీ ఏదో ఏదో రాశారు. అందుకని ఇప్పుడు నేనే పలకరించాల్సి వచ్చింది."



రవీంద్రనాథ్ టాగోర్ జయంతి, హైదరాబాద్ ఎల్బీడీఓ కార్యాలయంలో శ్రీ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు శ్రీ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ కార్టూనిస్టు శ్రీ హరగోపాల్ గారిని సన్మానించారు.

సత్యం మాట్లాడలేదు.

"ఇప్పుడు చెప్పండి మీరు చెప్పదలచుకున్నది!" అంది.

"అదే చెప్పాను కదండి. ఇలా హఠాత్తుగా కలుసుకుని రోడ్డు మీద ఏం చెప్పమంటారు... రేపు వీలయితే..."

"సరే. రేపు మధ్యాహ్నం ఒంటిగంటకి రండి ఈ పోస్టాఫీసు దగ్గరకి."

సత్యం అంగీకరించి ఇంగ్లీషులో వందనాలు తెలిపాడు.

సీత మెల్లిగా బయలుదేరి వెళ్ళింది.

✦✦✦

పోస్టాఫీసు పక్కని చెట్టు నీడని కారు ఆపాడు సత్యం, ఒంటి గంట అయింది.

సీత ఇంకా రాలేదు.

ఎండ తీవ్రంగా ఉంది. గాడుపు వీస్తున్నది.


ఒంటిగంటమీద... మూడు నిముషాలు అయింది. సిగరెట్టు అంటించాడు సత్యం.

రెండు పీల్పులతో చిరాకు పుట్టింది. విసిరి నేలకు కొట్టాడు... సీత ఇంకా రాలేదు!

సీత తనతో మాట్లాడటానికి... ఇలాటి సమయం ఈ మిట్టమధ్యాహ్నమపుడు మండుతున్న తారురోడ్డు పక్క ఎందుకు నిర్ణయించింది. తను చెప్పి ఉండవలసింది మధ్యాహ్నం వద్దు, సాయంత్రం మాట్లాడదామని! మధ్యాహ్నం మాట్లాడడానికి ఒప్పుకున్నది సాయంత్రం అంటే ఎందుకు ఒప్పుకోదు. మధ్యాహ్నానికి సాయంత్రానికి తేడా ఏముంది.

చాలా ఉంటుంది అనుకున్నాడు సత్యం. నలుపుకీ తెలుపుకీ, ఏడుపుకీ నవ్వుకీ ఉన్నంత తేడా అశుభానికీ శుభానికీ ఉన్నంత, ఇష్టతకీ అయిష్టతకీ ఉన్నంత. ఈ తేడాలు తెలిసే వాటి విలువలు తెలిసే సీత తమ సమాగమానికి ఈ మిట్టమధ్యాహ్న ముహూర్తం నిర్ణయించిందా?

నీకూ నాకూ కలసి ఇంకో రేపు లేదు అని మొదట గంభీరంగా ధ్వనించిన సీతకి, తరువాత రెండు నిముషాలలో సత్యాన్ని నిర్భయంగా చూచి అతని మాటలోని 'సిన్సియారిటీ'ని తూచిన సీతకి తేడావుంది. అందుకే సత్యం మళ్ళీ బతిమాలగానే 'రేపు'కి అంగీకరించింది.



సత్యం టైము చూశాడు. ఒంటిగంటా అయిదు నిముషాలు అయింది... అరఫర్లాంగు దూరంలో ఉన్న హాస్టలు గేటులోంచి సీత బయటకు వస్తూంది. కూడా ఒక శ్రుతకీర్తి ఉంది. ఒక్క నిముషంలో సీత కారు దగ్గరికి వచ్చింది.

కారు దిగి బయటకు వస్తూ చిరునవ్వు నవ్వాడు సత్యం, సీత నవ్వింది బదులుగా.

సీతకి ఇంత శ్రమ ఇచ్చినందుకు ఇంగ్లీషులో విచారించాడు సత్యం. శ్రుతకీర్తి ఆగకుండా తిన్నగా పోస్టాఫీసులోకి వెళ్ళి ఒక కార్డుకొని మహా వేగంతో రాత ప్రారంభించింది.

ఈ 'ఇందుకు సాక్షురాలిని' సీత ఎందుకు తెచ్చిందో అంతుపట్టలేదు సత్యానికి.

పోస్టాఫీసు కటకటాలకి జేరబడి నించుంది సీత. ఎదురుగా ఎండలో నిలబడ్డాడు సత్యం.

తల వంచుకుని సీత అన్నది!

"చెప్పండి మీరు చెప్ప దలచుకున్నదేదో."

ఆశ్చర్యపడ్డాడు సత్యం. పని తొందరలో ఉన్న తాసీల్దారు, ఒక్క క్షణం తెరిపిచేసుకొని ఉద్యోగాభ్యర్థనార్థం వచ్చి ఎదురుగా నిలిచిన కుర్రాణ్ణి చెప్పవయ్యా, నీ గోడు అన్నట్టుగా ఉంది. ఇలా అడిగితే అర్జునుడు, రోమియో, డాన్వాన్ కలసి రిహార్సలు వేసుకున్నా ఒక్క ముక్క అనలేరు. మాట పెగలదు... తనని ఇంకోళ్ళ ఎదుట ఫూల్చేసే ఉద్దేశంతోనే సీత ఇంకో అమ్మాయిని తెచ్చిందా?

తటాలున తల ఎత్తాడు సత్యం. తనవేపు చూస్తున్న సీత కళ్ళు, తన చలనం చూడగానే వాలిపోటం చూశాడు. నవ్వొచ్చింది.

ఆ నవ్వుకే ఇంకా కొంచెం తెలుపు రంగు వేసి జవాబు చెప్పాడు– "ఎలా సీతా! ఇంత ఎండలో, ఈ రోడ్డు మీద నుంచుని నేనేమి చెప్పగలను? దయచేసి ఈ కారులో ఎక్కు, మెరీనా హోటలుకు వెళదాం. అక్కడ వివరంగా చెప్తాను."

"సార్! అలా వద్దండి... ఇక్కడ చెప్పండి. ఇక్కడ ఎవరూ లేరుగా మన మాటలు వినడానికి?" అంది సీత.

"పోనీ మీ ఫ్రెండుని కూడా రమ్మనండి మీకు అభ్యంతరం లేకపోతే. ఇంకా మెరీనాలో కూర్చోటానికి ఇష్టంలేకపోతే కారులోనే చెబుతా. తిరిగి వచ్చి మీ హాస్టలు దగ్గర డ్రాప్ చేస్తా."

"అబ్బే అవసరం లేదండి... ఇక్కడ చెప్ప వచ్చండి!" అంది సీత.

"చెప్పకూడదనలేదు నేను... చెప్పలేను అంటున్నా!"

ఇద్దరికీ మనస్సులు చివుక్కుమన్నవి.

మరుక్షణంలో వాని క్రీనీడలు ఇద్దరిమీదా పడ్డాయి.

సత్యం మళ్ళా ఒక మెట్టు తగ్గాడు. మనసు కుదుటపరచుకుని– "పోనీలెండి మీకు ఇప్పుడు వీలులేకపోతే సాయంత్రం కలుసుకుందాం!"

"వీల్లేదండి! ఇప్పుడే చెప్పండి చెబితే. ఇంకో మాటు కలుసుకుందుకు వీలు ఉండదు!" అంది సీత కొంచెం మొండిగా.

సత్యం ఈ దెబ్బకి తట్టుకోలేక పోయాడు.

"సరేలెండి. అయితే నేనేం చెప్పలేను. మీరు వెళ్ళొచ్చు!" అన్నాడు.

ఇంటర్వ్యూ ఇంత అపభ్రంశంగా, హఠాత్తుగా అపశ్రుతులతో ముగుస్తుందని ఇద్దరూ అనుకోలేదు.


సీత మనస్సు చివుక్కుమంది.


అతను తనని 'వెళ్ళు' అని అంత హఠాత్తుగా, అంత పొగరుగా అన్నందుకు.

సుడిగుండాలతో గాడుపు చెలరేగింది.

"సరే వెళ్తాలెండి. మీరింక ఉత్తరాలు రాయ వద్దు!..." అంటూ... సత్యం రాసిన తుదిలేఖ అందించింది.

"రాయను లెండి!" అంటూ లేఖ అందుకో బోయాడు సత్యం.



జారి కింద పడిపోయింది ఆ ఉత్తరం.

ఒక్క క్షణం కిందకి చూశాడు సత్యం.

తిరిగి సీత వేపు చూశాడు.

ఉత్తరం తియ్యకుండా అలాగే వదిలేసి కారు తలుపు తీశాడు.

సీత చలించింది. విచారించింది. తను అనుకోని విధంగా కథ తిరిగింది. కాని తను పూర్తిగా బాధ్యురాలు కాదేమో అనుకుంది... అయితే ఈ తిరుగుబాటు తనకి ఇష్టం లేదా.... తక్షణం సీత రెండడుగులు ముందుకు వేసింది.

చివరి ప్రయత్నంగా– "ఏమండి! అసలు నా ఎడ్రసు ఎలా తెలిసింది?" అంది తటాలున.

ఉద్విగ్నుడై కళ్ళుమూసుకుని కారు ఎక్కుతున్న సత్యానికి సీత మాటల బరువు తెలియలేదు. పరిస్థితులు ఇలా వక్రించాక తిరిగి అతన్ని ఈ ప్రశ్నతో నిలవేసి, బహుశా అతను చెప్పదలచుకున్నది అతనికి తెలియకుండానే చెప్పించి, సక్రమపరచాలనే ఉద్దేశాల, ఆశల, ఛాయలు సీతలో ఉన్నవని అతను గ్రహించలేదు.

కోపంతో, కసితో, బాధతో, పసివాడిలా జవాబిచ్చాడు సత్యం– "నేనింకేం చెప్పను, నేను వెళ్ళిపోతున్నా!" అని.

తన సదభిప్రాయాన్ని, తన ఆశని, తన వినతిని, తనని లక్ష్యం చేయకుండా సత్యం తిరిగి అవమానించినందుకు కోపంతో, సీత చెంపలు ఎర్రబడినవి... పెదవులు వణికాయి... స్వస్తి వాచకానికి నాంది చదివింది.

"అయితే, సరేలెండి. ఇంకెప్పుడూ ఉత్తరాలు రాయకండి!" అంది మహా కోపంగా.

"రాయనులెండి" అన్నాడు సత్యం కారుస్టార్టు చేస్తూ.

రోదసిలో విహరిస్తున్న శతసహస్ర దేవతల కంఠాలు ఎడారి సంగీతపు నిర్జీవరాగాన్ని ఆలాపించాయి.

సముద్రుడు వినలేక హోరున ఘోషించాడు.

కారు స్టార్టుచేసి తిన్నగా ఉన్న రోడ్డు చివరికి చూసిన సత్యానికి దూరంగా ఆ తారురోడ్డు మీద మెరుస్తున్న ఎండమావులు కనపడ్డాయి.

'ఎండమావులు' అనుకున్నాడు.

నూరు గజాలు కారు పరుగెత్తేసరికి సత్యం కారుకి బ్రేకు వేసి ఆపాడు.

తను పావు నిముషం క్రితం ఎండమావులు అనుకున్నవి నిజంగా ఎండమావులు కావు... రోడ్డుప్రక్క కార్పొరేషన్ పంపుకి చిల్లుపడి మంచినీళ్ళు రోడ్డుమీద చిన్న తటాకం వలె నిలిచాయి. 'ఎండమావులు కావు' అనుకున్నాడు కారు ఆపిన సత్యం.

అనిర్వచనీయమైన అనుభూతికి లోనై అర్థం కాని ఊహలతో వెనక్కి చూశాడు.

దూరంగా పోస్టాఫీసు దగ్గర ఎండలో నిలిచిన సీత శిలావిగ్రహం వలె... అక్కడే నిలచి వుంది. పావు నిముషం నిశ్చేష్టుడై చూశాడు సత్యం. సీత ఒంగి నేలమీద పడివున్న నలిగిన ఉత్తరం తీసింది.

మళ్ళీ తల వంచుకుని నిలుచుంది.

ఆనందంతో, పట్టరాని ఆనందపు బాధతో ఆ అబ్బాయి సత్యనారాయణ హృదయం ఉధృతంగా కొట్టుకుంది.

కారు మలుపు తిప్పకుండానే వెనక్కి నడిపాడు మహావేగంతో. వందగజాల దూరంలో ఉన్న పోస్టాఫీసుకి తను చేరేవరకూ సీత అలాగే నించుని ఉంటుందా– ఉండదా అనే ప్రశ్న అతని హృదయం అడిగింది.

దిగంతాలకు పోయి వచ్చిన ఆ ప్రశ్న అతని చెవులలో ప్రతిధ్వనించింది. ఆ ప్రశ్న సీతని స్పృశించింది.

"ఉంటానా? ఉండనా?" అని ప్రశ్నించుకుంటూ నిలచింది సీత మహా వేగంతో వెనక్కి వస్తున్న కారును చూస్తూ...


సత్కళా భారతి
27 వ వార్షికోత్సవం సందర్భంగా
కార్టూన్ పోటీ

హాస్యానందం సౌజన్యంతో

నిర్వహిస్తున్న ఈ కార్టూన్ పోటీలో కార్టూనిస్టు మిత్రులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ...

| | |
|---|---|
| మొదటి బహుమతి- | రూ.5,000/- & ప్రశంసాపత్రం |
| రెండవ బహుమతి- | రూ.3,000/- & ప్రశంసాపత్రం |
| మూడవ బహుమతి- | రూ.2,000/- & ప్రశంసాపత్రం |
| విశిష్ట బహుమతులు(5) | రూ.1,000/-& ప్రశంసాపత్రం |



కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ:
అక్టోబర్ 10, 2023

బహుమతి పొందిన కార్టూనిస్టులకు అక్టోబర్,27 న హైదరాబాద్‌లో బహుమతి ప్రదాన సభ ఉంటుంది. వీరికి వ్యక్తిగతంగా తెలియజేస్తాం!

బహుమతి పొందిన కార్టూన్లు, హాస్యానందం నవంబర్ సంచికలో ప్రచురింపబడతాయి.

ఈ మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను–
hasyanandampoteelu@gmail.com




మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని
పరిచయం చేస్తున్న శీర్షిక! 3

## బాచి

**గుం**టూరు జిల్లా స్టువర్టుపురంలో 1961 లో జన్మించిన శ్రీ అన్నం శ్రీధర్, వీరి అమ్మగారి నిక్‌నేమ్ 'బాచి'ని వీరి పెన్‌నేమ్ చేసుకొని గత 45 సంవత్సరాలుగా కార్టూన్లు గీస్తున్నారు.

1986లో న్యాయశాస్త్రంలో పట్టా పుచ్చుకుని, 32 సంవత్సరాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, హైదరాబాదులో హైకోర్టులో ప్రాక్టీస్ చేసి, ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్, అమరావతిలో హైకోర్టులో గత ఐదు సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేస్తున్నారు.

1977సంవత్సరంలో కార్టూన్లు మొదలుపెట్టిన బాచి కార్టూన్లు అన్ని తెలుగు దిన, వార, పక్ష, మాసపత్రికల్లోనే కాకుండా తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ పత్రికలలో కూడా ప్రచురితమయ్యాయి.

హాస్య ప్రధానమైన కార్టూన్లకే ప్రాధాన్యమిచ్చే బాచి ఆంధ్ర పాఠకులకు సుపరిచితులు.

వివిధ పత్రికలలో...రాధారాంబాబు, ఫ్యామిలీ ఫన్, తీన్మార్, కింకారావం, కోర్టూన్లు, బాబు బాగా చిలిపి, పేరిట కార్టూన్ శీర్షికలు నిర్వహించారు. 'తీన్మార్' నవ్య వారపత్రికలో మూడు సంవత్సరాలు పైగా నిర్వహించారు.

2015లో ప్రవేశపెట్టిన తొలి **'బాపూరమణ పురస్కారం'** వీరిని వరించింది. అంతేకాకుండా తలిశెట్టి రామారావు అవార్డు, మళ్ళా జగన్నాథం స్మారక పురస్కారాలతో పాటు అనేక పత్రికలు, సంస్థలు నిర్వహించిన కార్టూన్ల పోటీలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో బహుమతులు అందుకున్నారు.


వీరికి కథ వ్యాసంగంలో, నటనలో కూడా ప్రవేశం ఉన్నది.


వీరి కథలు అనేక పత్రికలలో బహుమతులు అందుకున్నాయి.


వీరు నటించిన 'బొమ్మలు చెప్పిన భజగోవిందం' నాటకానికి 2009-2010 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి **'బంగారు నంది'** అందుకున్నారు.

కార్టూనిస్టు అనేవాడు తప్పకుండా కనీసం రోజుకు ఒక కార్టూన్నైనా గియాలని కోరుకునే బాచి...ప్రతిరోజు ఒక కార్టూన్ గీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు.


బాచిగారు మరిన్ని నవ్వించే కార్టూన్లతో తమ జైత్రయాత్ర కొనసాగించాలని హాస్యానందం మనసారా కోరుకుంటోంది.

















అమ్మాయి చామన ఛాయగా వున్నదని వచ్చిన పెళ్ళి సంబంధా లన్నీ చెడిపోతున్నాయి పిన్నీ!!



ఆఫీస్‌కి టైమవుతోంది... ఇప్పుడు తలస్నానం చేస్తే జుట్టు ఆరుతుందంటావా?!



చుట్టుపక్కల వాళ్ళు టీవి ఎంతంటే.. చెప్పలేక ఛస్తున్నా... దాని రేటెంతో ఈ రోజు షాపులో కనుక్కోండి...


అబ్బాయిని సివిలింజినీరింగ్ చదివించాను.. పిన్నీ!!


నిజమే సార్... మన జిల్లాలో ఈ డాం కట్టలేదు... మొన్నటి వరదలకి ప్రక్క జిల్లా నుండి కొట్టుకు వచ్చింది...


ఆయన మరణించినా వారెప్పుడూ 'మాతోనే' వుంటారు!!
మహాకవి రుద్రయ్య సంతాప సభ


డాక్టరు గారు తినమన్నది వంటల్లో పీచు పదార్థాలండీ... కొబ్బరి పీచు కాదు!!


నువ్వింతకు ముందు సర్కస్‌లో పనిచేశావు కాబట్టి సరిపోయింది..లేకపోతే ట్రాఫిక్‌లో చాలా కష్టంరా!!

# హ్యాపీ బర్త్‌డే బ్నిం!




**అ**క్టోబరు నెల 28వ తేదీ మహానటి సూర్యకాంతం పుట్టినరోజు. బాబోయ్ అనకండి! వివేకానంద శిష్యురాలు సిస్టర్ నివేదిత పుట్టిన్రోజు కూడా!

ఇంకా చాలామంది మహానుభావులు పుట్టారు 28న, వేరే వేరే నెలల్లో (మన సీనియర్ ఎన్‌టిఆర్‌లా)

మనందరి స్నేహపాత్రులు హాస్యానందం ఫుల్ పిల్లర్ కళారత్న బ్నిం పుట్టినరోజు కూడా 28 నే. అచ్చంగా అక్టోబర్‌లోనే!

ప్రతీ పుట్టిన్రోజుని ఓ కొత్త పుస్తకం పుట్టిన్రోజుగా రాసేసి విడుదల చేసేయడం... దానికి మనందరం 'శభాష్' అంటూ... ఆ పుస్తకాలు కొనేసి దాచుకోవటం మనకి అలవాటయిపోయింది. ఈసారి ఏం రాస్తున్నాడా... అని ఆరా తీస్తే... వాళ్ళ బెస్ట్ ఫ్రెండ్ అక్షజ్ఞ పబ్లికేషన్స్ వెంకట్‌గారు, ఆయన రాసింది ఫెయిర్ చేస్తున్న సెక్రటరీ సుజాత, తేల్చిన విషయం ఏంటంటే...



ఆయన **'ఓల్డర్ అండర్ స్టాండింగ్'** పుస్తకం రాస్తున్నారట!

అదేమిటి 'ఓల్డర్ అండర్ స్టాండింగ్' ఆయన రాయడం ఏమిటి? ఓల్డేజ్ వచ్చిందా కొంపదీసి...? అంటే కాదనే చెప్పాలి.

ఎందుకంటే...ఆయన పెళ్లి కాకుండానే...**'మిసెస్ అండర్‌స్టాండింగ్'** రాసారు...

పిల్లా జల్లా లేకుండానే **'చిల్డ్రన్ అండర్‌స్టాండింగ్'** రాసారు.

ఇప్పుడు ఓల్డేజ్ రాకుండానే **'ఓల్డర్ అండర్ స్టాండింగ్'** రాస్తున్నారని భోగట్టా బయటపడింది – యస్! ఆయనకి ఓల్డేజ్ ఏంటి? జస్ట్ ఫర్ సిక్స్‌టీ(న్) ప్లస్ అంతే!


**మెనీ మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్...అప్ టూ 'ఓల్డేజ్'**

## ప్రపంచ చిరునవ్వు దినోత్సవం

**ప్రపంచ చిరునవ్వు దినోత్సవం –అక్టోబర్ 6. ఇది ప్రపంచ చిరునవ్వు దినోత్సవం! మీ చుట్టూ ఉన్నవారికి సరళమైన చిరునవ్వుతో ఆనందాన్ని కలిగించండి!**

**ప్రపంచ చిరునవ్వు దినోత్సవాన్ని ఎలా జరుపుకోవాలి?**

- అపరిచితులను చూసి నవ్వండి... మీకు ఎదురైన ప్రతి ఒక్కరిని చూసి నవ్వుతూ మీ రోజును ప్రారంభించండి. ఈ సాధారణ చర్య ఒకరి రోజులో పెద్ద మార్పును కలిగిస్తుంది.
- స్మైలీ కార్డ్‌ని పంపండి... మీకు తెలిసిన వారికి లేదా అపరిచితుడికి కూడా కార్డ్‌ని పంపండి.
- మీ సమయాన్ని స్వచ్ఛందంగా అందించండి. అవసరమైన వారికి మీ సమయాన్ని స్వచ్ఛందంగా అందించడం వల్ల చాలా మంది ముఖాల్లో చిరునవ్వు వస్తుంది.
- స్మైలీ సెల్ఫీని పోస్ట్ చేయండి! మీరు నవ్వుతున్న సెల్ఫీని సోషల్ మీడియాలో పోస్ట్ చేయండి... మరియు ఇతరులను కూడా అలా చేయమని ప్రోత్సహించండి!
- స్మైలీ టెక్స్ట్ పంపండి! మీరు శ్రద్ధ వహించే వారికి చిరునవ్వుతో కూడిన వచన సందేశాన్ని పంపండి.



Doctors' Smile Club
Smile, it's free therapy.
Guntur

# కవి సమ్మేళనం




నిమ్మగడ్డ కృష్ణ,
8105712574.


**ఇంకొద్ది సేపట్లో కవిసమ్మేళనం అన్న ప్రకటనతో అప్పటి దాకా మాట్లాడుకుంటూ కూర్చున్నవారందరు సైలెంట్ అయి పోయారు.**

**తాను కూడా ముందే పేరు నమోదు చేసుకోవడంతో ఉత్సాహంగా ఉన్నాడు రమణ.**

మొదటగా ఎవరో పెద్దాయన కళ్ళజోడు సవరించుకొని జేబులో నుండి ఒక కాగితం తీసి కవిత చదవడం ప్రారంభించాడు. అయిదు నిమిషాలపాటు చదివి (అప్పటికే ఆయాసం రావడంతో) ముగించాడు.

మరొకరిని స్టేజి పైకి పిలిచారు కవిత చదవడానికి. వచ్చినాయన ముందు తన పరిచయం పేరుతో తన చదువు, వృత్తి కుటుంబం గురించి ఒక పావుగంట సేపు డబ్బా కొట్టుకొని... ఆఖరున ఏదో నాలుగు లైనుల కవిత చదివి వెళ్ళిపోయాడు. మరొక ఆవిడ పాట పాడటం మొదలెట్టింది, అక్కడున్న నిర్వాహకులు అమ్మా, ఇది పాటల కచేరి కాదు! కవిత చదవండి అనడంతో నాకు కవితలు రావు అని పాట పూర్తి చేసి స్టేజి దిగి వెళ్ళిపోయింది.

ఇదంతా చూస్తున్న రమణకి పిచ్చెక్కిపోయింది.

ఒకాయన ఏదో ఒక రాగం అంటూ రాగాలు తీసాడు.

మరొకవ్యక్తి కవిత బదులు చిన్న కథ చెప్పి చివర్లో ఇది నా స్వీయ కవిత అని ముగించాడు. అసలు ఇది కవిసమ్మేళనమా? ఏంటో అర్థం కాక కొందరు పిచ్చెక్కుతేందేమో అనుకుంటూ లేచి వెళ్లిపోయారు.

ఈలోపు కవిత చదవడానికి ఒక అమ్మాయి స్టేజిపైకి వచ్చింది. –

ఆశ్చర్యంగా ఆమె చేతిలో ఏ కాగితం లేకపోవడంతో అబ్బో చిన్న వయసులోనే చూడకుండానే సభలో కవిత చదవడానికి వచ్చిందే అని ఆ అమ్మాయిని మనసులోనే మెచ్చుకున్నాడు రమణ.

కానీ ఆ అమ్మాయి ఆగి ఆగి చదవసాగింది. నిశితంగా ఆమెనే గమనించిన రమణ ఆమె బ్లూటూత్ ద్వారా విని కవిత చెబుతుందని తెలుసుకొని ఓరిని ఆఖరికి ఈ కవిసమ్మేళనాలను కూడా వదలరా? మీ టెక్నాలజీ వాడకం తగలెయ్యా! అని తిట్టుకున్నాడు రమణ.

ఈలోపు ఒక పెద్దమనిషి స్టేజి పైకి వచ్చాడు

మైకు చూడగానే పూనకం వచ్చినట్టు ఉపన్యాసం దంచి కొట్టాడు. (ఆయనని ఎవ్వరు ఆపలేక నోరుమూసుకుని చెవులప్పగించి కూర్చు న్నారు అందరూ) తన వంతు రావడంతో స్టేజి పైకి వెళ్లి జేబులోనుండి కాగితం తీసి తాను రాసుకున్న కవితను చదవడం ప్రారంభించాడు రమణ.




పది లైనులు చదివాడో లేదో... రమణ దగ్గర నుండి మైకు తీసుకుని "ఈ కవిసమ్మేళనం ఇంతటితో ముగిసింది" అని ప్రకటించిన నిర్వాహకులను ఏమి అనలేక... హాయిగా ఇంట్లో పాత సినిమా చూస్తూ కూర్చోక... ఇంత దూరం కష్టపడి వచ్చినందుకు, సభలో కవిత బాగా చదవాలని రిపర్సల్ వేసుకొని సమయం వృథా చేసుకున్నందుకు తనని తానే తిట్టుకుంటూ ఇక జీవితంలో కవిసమ్మేళనంకు వెళ్ల కూడదని గట్టిగా నిర్ణయించుకొని ఇంటి దారి పట్టాడు రమణ.

# ఆ సాకుతో!



బొందల నాగేశ్వరరావు,
9500020101

**ఆ రోజు ఆ కార్యాలయపు అధికారి బొంగరాల శింగరాజు పదవి విరమణ చేశాడు. వీడికోలు సభానంతరం ఆయన్ను ఇంటివద్ద దిగబెట్టి రావటానికి కొందరు కార్యాలయపు సిబ్బంది తయారైయ్యారు.**

**“సార్! మీ కోసం కారు వాకిట్లో తయారుగా వుంచాం... కారెక్కి కూర్చున్నారంటే త్వరగా వెళ్ళిపోదాం. లేవండి!” అంటూ జబ్బ పట్టుకొని లేపబోయాడు శింగరాజు సీటుకు రాబోయే జగన్నాథం.**

జగన్నాథం చేతిని గట్టిగా ఆవలకు నెట్టిన శింగరాజు–

“మీరు తీసుకు వెళితే నేను ఇంటికి రానయ్యా!... నాకు ప్రియమైన, బాగా దగ్గరైన నా తోటి అధికారిణి వందన వచ్చి తీసుకు వెళ్ళి కార్లో కూర్చోపెట్టాలి. అలాగే తనూ నా ప్రక్కన కూర్చొని మా ఇంటికి రావాలి!” అన్నాడు చిన్న పిల్లాడిలా మారాం చేస్తూ శింగరాజు.

ఘొళ్ళున నవ్వారు అందరూ.

వాళ్ళను అదోలా చూశాడు శింగరాజు.

“అంటే తమర్ని కొత్త పెళ్ళి కూతురిని తీసుకు వెళ్ళినట్టు తీసుకెళ్ళి కార్లో కూర్చో పెట్టుకొని ఇంట్లో దిగబెట్టాలంటారు. అంతేగా!” శేషగిరి.

“అవునయ్యా!... ఇది సంవత్సరం నుంచి నా గుండెల్లో స్ట్రాంగ్గా గూడు కట్టుకొని వున్న కోరిక!” అన్నాడు బొంగరాల శింగరాజు.

శింగరాజు కోరికను అధికారి వందనకు వివరించారు.

ఆమె అలాగే నన్నట్టు తనలో తానే నవ్వు కొని వచ్చి శింగరాజును లేపుకు వెళ్ళి కార్లో కూర్చోపెట్టి ఆయన పక్కన అతుకున్నట్టు కూర్చొంది.

ఆ సన్నివేశం శింగరాజుకు మహదానందం కలిగించగా భలే హ్యాపీ ఫీల్ అయ్యాడు.

✦✦✦

మరుసటి రోజునుండి ఇంటికే పరిమితమైన శింగరాజు వందన్ను చూడకుండా రెండు నెల్లు గడిపాడు. అయితే మనిషి మాత్రం వందన దిగులుతో చిక్కి శల్యమై సగమై పోయాడు. అంతే కాదు దేవదాసులా గడ్డం పెంచుకొని పిచ్చాడిలా ఇంటా బయట విరహ గీతాలు పాడు కొంటూ తిరుగుతున్నాడు పాపం.

అలాంటి సమయంలో సింగరాజుకు అదృష్టం కలిసొచ్చి వందన్ను చూసే భాగ్యం ఓ రిటైర్డు ఆడ గుమాస్తా మరణం ద్వారా కలిగింది.


ఇక్కడో మాట చెప్పుకోవాలి. వాస్తవానికి తన క్రింద ఎంతో కాలం పని చేసి మరణించిన ఆడ గుమాస్తాను గురించి అస్సలు బాధపడని శింగరాజు అక్కడికి సంతాపం తెలుపటానికి వందన వస్తుందని తెలుసు కొని ఆమెను చూడబోతున్నాడని తెగ సంబరపడి పోయాడు మనసు లోనే.

వెంటనే మరణించినావిడ అంత్య క్రియల్లో పాల్గొనే ముఖ్యత్వాన్ని భార్యకు నమ్రతతో వివరించి అక్కడికి వెళ్ళటానికి అనుమతిని కోరాడు శింగరాజు.

‘సరే వెళ్ళండి’ అంది అనుమతినిస్తూ ఆయన భార్య.

అయిదు నిముషాల్లో గడ్డం గీసుకొని స్నానమది ముగించుకొని కొత్తపెళ్ళికొడుకులా తయారై అంత్యక్రియలకు బయలుదేరాడు ఆటోలో.

శింగరాజు ‘లలలా... లలలా’ అని పాడుకొంటూ... తను వెళ్ళేది చావింటికన్న సంగతే మరచిపోయి!




శింగరాజు గబగబా ఆటో దిగి లోనికెళ్ళి తనతో తీసుకెళ్ళిన పూలదండను అర్జంటుగా ఆమె పార్థీవదేహం మీదుంచి దణ్ణం పెట్టుకొని వచ్చి కుర్చీలో కూర్చొన్నాడు కుతూహలంగా!... తనకు ప్రియమైన వందన కోసం ఎదురు చూస్తూ!

అంతలో....

“ఏమిటీ సార్! ఏదో ఫంక్షన్కు వచ్చినట్టు జిగేల్ బట్టలతో ఘుమఘుమలాడుతూ దిగారు. వందన మేడంగారి కోసమేగా?!” అన్నాడు పెద్దగా... అప్పుడే వచ్చిన ఆఫీసు అటెండరు అనంతు.

వున్నట్టుండి తన వెనుక నుంచి వినబడిన

ఆ మాటలకు షాక్ తిన్నట్టు తిరిగి చూశాడు శింగరాజు.

నవ్వుతూ కనబడ్డాడు అనంతు.

“ఓహ్! నువ్వేనా? ఏంటానవ్వు?... అయినా అలా పెద్దగా అరుస్తావేమిటయ్యా! నిజమే!... నువ్వన్నట్టు నేనొచ్చింది చావు సాకుతో నా వందన్ను చూడ్డానికే! ఇదిగో వందన సరే నంటే అలా బీచీకో, మాలుకో వెళ్ళి రోజంతా గడిపేయ్యాలనుందయ్యా!ఇదిగో వంద... తీసు కెళ్ళి నువ్వూ గుట్టుగా జల్సా చేసుకో!...” అన్నాడు శింగరాజు.

వందనోటును జేబులో పెట్టుకొన్న అటెం డరు అనంతు– “సార్! అదిగో వందన మేడం ఇటే వస్తోంది!” అన్నాడు మెల్లగా ముసి ముసి నవ్వులతో.

“ఏదీ?”తల పైకెత్తి వందన్ను చూసి–

“అదేంటి అనంతూ... ఆమె వెంట ఎవడో విల్లన్గాడొకడు వస్తున్నట్టుంది!” అన్నాడు శింగ రాజు మరీ మెల్లగా.

“ఆడు విల్లన్ కాదండి సార్! వందన మేడం గారి మొగుడు” జవాబిచ్చాడు అనంతు. ఆ మాటతో మళ్ళీ షాక్ తిన్నాడు శింగరాజు.

“సార్ ! ఏమిటి షాకై య్యారా! మరైతే ఇప్పుడు చెప్పబోయే ఈ మాటకు డబుల్ షాకుతో ఇక్కణ్ణుంచి పారిపోతారేమో!”అని పెద్దగా నవ్వి షాకిచ్చాడు అనంతు.

“ఏంటి అనంతూ!... నువ్వంటుంది. టెన్షన్ పెట్టమాకయ్యా... విషయ మేమిటో చెప్పు?”

“చెపుతానుగా...మీ తలను కాస్త పైకెత్తి అలా చూడండి. మీరు అప్పుడప్పుడు చెపుతుంటారే... మీ ఇంట్లో మీకో విలన్ మేడం గారు వున్నారని... అవిడగారొస్తున్నారు సార్!” అన్నాడు అనంతు.

“ఆవిడగారేంటయ్యా బాబూ! అది స్వయాన నా పెళ్ళామే!” అంటూ చూశాడు.

‘మై గాడ్ నన్ను వెళ్ళమని నాకు పర్మిషనిచ్చి నన్ను చెక్ చేయటానికి తను నా వెనుకమాలే వస్తుందా?... కాకపోతే ఆవిడకూ ఈ చని పోయినావిడకు వున్న సంబంధం ఏమిటబ్బా’ అనుకొంటూ ఎదరెళ్ళి పళ్ళికిలిస్తూ– “నువ్వు ఇక్కడికే వస్తున్నట్టు చెప్పుంటే ఇద్దరం కలిసే వచ్చే వాళ్ళం కదా!” అన్నాడు సతీమణితో శింగరాజు.

కోపంతో శింగరాజు కళ్ళలోకి చూస్తూ–

“చనిపోయినావిడగారి భర్త భద్రంగారు న్నారే... వారు నాకు తెలుసు. కబురంపితే వచ్చాను... ఇంతకు వందన్ను చూశారా?” వ్యంగ్యంగా అంది శింగరాజు సతీమణి.

“అబ్బే! చూల్లేదే!...ఇంతకు వందనెవరూ?”

“మీ పదవి విరమణరోజు కారులో మిమ్మల్ని అతుక్కున్నట్టు కూర్చొని ఇంటి వరకూ వచ్చి దిగబెట్టి వెళ్ళిందే ఆవిడ. నిత్యం కల్లో కూడా ఆవిడ్ను కలవరిస్తూ ఇప్పుడు ఎవరని అడుగు తారేంటీ?” ప్రశ్నించింది సతీమణి.

ఏడ్వలేక నవ్వాడు శింగరాజు.


“ఉష్! అలా పిచ్చిగా నవ్వటం మాని కిమ్మన కుండా నా ప్రక్కనే కూర్చొండి!” అంది గుడ్లు రిమి చూస్తూ.

“అలాగే!” అని చేతులు కట్టుకొని మెల్లగా అటు తిరిగి చూశాడు శింగరాజు.

అప్పుడే వందన, అమె భర్త ఆ పార్థీవ దేహా నికి దండ వేసి... మౌనంగా దణ్ణం పెట్టుకొని తిన్నగా వస్తుంటే గుటకలు మింగుతూ వందన్ను చూశాడు శింగరాజు.

శింగరాజు ‘దేని’ కోసం ఇక్కడకు వస్తు న్నాడో తెలుసుకుని అతని సతీమణికి ఉప్పం దించిందన్న విషయం మన శింగరాజుకి ఎప్పటికీ తెలియదు...

మీరు కూడా చెప్పొద్దు ప్లీజ్!




# నెల నెలా నవ్వుల వెన్నెల




**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు ప్రతి నెలా ఒక **అంశం** మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- పేరులో నేముంది?!

























మన సుబ్రం లాగా పేరుకు తగ్గట్టు
మీరు కూడా ఎప్పుడూ
శుభ్రంగా వుండాలి పిల్లల్లారా!
అప్లికేషన్ లో గళ్లు సరిపోక
నా పేరు సుబ్రం అని రాశారు మేడమ్!
నా పేరు సుబ్రహ్మణ్యం!
Mani



SECURITY
పెంటారావ్
CLASS-1
కాంట్రాక్టర్
'అన్నీ' ఎంక్వైర్ చేస్సాక..,
జస్టు 'ఆ' పేరు చూసి ఆమన్ని
రిజక్టు చేశా! లేకుంటే...
ఈ బంగ్లాకి రాణిని నేనే.గా!
ప్చ్!! ఛ!!
క్రిప్



నా సలహా విని వాడు "గోప్స్" అనే పేరుతో
రాయడం మొదలెట్టాకే.. స్టార్ తిరిగింది!
నేనిచ్చిన పేరు గాబట్టి ఈ క్రెడిటంతా నాదే!!
మరి! రేయింబవళ్ల నా కృషి?
గోప్స్ సన్మానసభ


పేరులోనే వుంది.అది పడనిదే
ఫైల్ కదపడు కదా!!
బకాసురరావు
XXX మినిష్టర్
ప్రదకజ


అతని పేరూ నాన్నగారి పేరూ ఒకటే... ఈ
సంబంధం ఒద్దంటే అమ్మానాన్న వింటేనా...
అయినా...మొగుణ్ణి పేరు పెట్టి పిలవాలంటే
అదృష్టం ఉండాలి మరి!
...అలాగే కిషోర్!...
DAVID


నా పేరు శ్వేతా అంటే అలా నవ్వుతారేటి
అమ్మగోరూ?!
INDIA
Siva Prasad


పెళ్ళికి ముందు మీ పేరు D V .దాస్
అంటే ఏమిటో అనుకున్నా దేవదాస్ అని
తరువాత తెలుసుకున్నా ...
TRబాబు


నా పేరు కరోన
మా విద్యార్థులు
నామకరణం
చేసారు....
పెండేల

# వినరో బ్రదరూ... వరహాల్రావ్ వాట్సాఫీసీకరణ గాథ



డా॥ ఎమ్.వి.జె. భువనేశ్వరరావు,
8500669505


**వరహాల్రావును చూస్తే ఆఫీసంతా గడగడలాడిపోతోంది. ఇంతకుముందు చాలామంది మేనేజర్లు వచ్చి, ట్రాన్స్‌ఫర్ అయి వెళ్లిపోయినా... వారెవరూ భయపెట్టలేనంతగా వరహాల్రావు స్టాఫ్‌ని భయపెట్టటం ఆశ్చర్యంగానే అన్పిస్తుంది.**

వరహాల్రావు పేరుకు తగ్గట్టుగానే కాస్త చిన్న సైజు వరాహంలా ఉంటాడు. నాలుగడుగుల నాలుగంగుళాలు ఎత్తు, బియ్యం బస్తా అంత లావు, నల్లని నిఖార్సయిన నలుపు, సగం బట్టతలతో ఖాళీ అయిన గుండు, పొట్టికాళ్లు, కళ్లకు భూతద్దాల లాంటి కళ్లద్దాలతో, జీన్‌పాంట్, వైట్‌షర్టు, టకప్‌లతో సడన్‌గా చూస్తే ఎనిమిదవ తరగతి స్టూడెంట్‌లా ఉంటాడు. అతని రూపాన్ని చూసి భయపెడుతున్నాడని ఎవరైనా అనుకుంటే ఉడికిన పప్పులో చెయ్యేసినట్లే.

ఏ పనైనా హైటెక్కుగా ఉండాలన్నది అతని పాలసీ.

గదిని ఊడ్చే పనినైనా సరే నూటికి నూరు శాతం ప్రపంచంలో ఎవరికన్నానైనా బాగా, నెంబర్‌వన్‌గా, అత్యుత్తమ నేర్పరితనంతో చెయ్యాలనేది అతనికి బాగా నచ్చిన ఫిలాసఫీ.

ఎటొచ్చీ ఆఫీస్‌ని హైటెక్కుగా ఉంచటమంటే... మామూలుగా కాకుండా ఇంకేదోలా స్పెషల్‌గా ఉంచడమేనని అతని ఉద్దేశ్యం.




మొబైల్ ఫోన్‌గా 'స్మార్ట్ ఫోన్'ని వాడటం మొదలెట్టిన దగ్గర్నుండీ అతని స్థయిలే మారిపోయింది.

వాట్సాప్ అనేది అన్నింట్లో అతనికి బాగా నచ్చిన ఫీచర్. దాంతో అది అతన్ని 'కరోనా ఫీవర్'లా పట్టుకుంది. ఎన్ని బూస్టర్‌లేసినా వదలటం లేదు.

పోలీసులొచ్చి హేండ్సప్ అని చెప్పినా అతనికి వాట్సాప్ అనే విన్పిస్తూ ఉంటుంది.

వాట్సాప్‌లో వచ్చిన న్యూస్‌తోనే అనుక్షణమూ ప్రభావితమవుతూ ఉంటాడు. వాట్సాప్ జోకులు చదివి, తనలో తానే నవ్వుకుంటాడు. వాట్సాప్ ఫోటోలని చూసి లేనిపోని ఊహలతో ఉబ్బితబ్బిబ్బవుతూ ఉంటాడు. ఏ విషయమైనా వాట్సాప్‌లో వచ్చిందంటే, వికీపీడియాలో వచ్చినంత ప్రామాణికంగా భావిస్తుంటాడు.

వాట్సాప్ వాక్కుని వేదవాక్కుగా భావించటమే కాదు, దానిని కాదన్న వారిపై మాత్రం విరుచుకు పడడం తన ప్రాథమిక హక్కుగా పరిగణిస్తాడు.

అనుకోకుండా ఒక వర్షంలో తడిసిన రాత్రి వరహాల్రావుకి వినూత్నమైన అయిడియా వచ్చింది.

ఆఫీస్‌ని అందరూ కంప్యూటరీకరణ చేసినట్లుగా, వాట్సాఫీసీకరణ చెయ్యాలని డిసైడ్ అయ్యాడు. ఆలోచించిందే తడవుగా ఆఫీస్‌కి బయలుదేరిపోయాడు. అర్థరాత్రి అని ఆగలేదు.

ఆఫీస్‌కి తొందరగా అయితే వచ్చేసాడు కాని, ఆ విషయం పాపం ప్యూన్ పాపారావుకి తెలీక, ఆఫీస్ తలుపులు తెరవటానికి రాలేదు. చెట్టుక్రింద ప్లీడర్‌లాగున, అతడొచ్చే వరకూ వరహాల్రావు వెయిటింగ్ చెయ్యక తప్పక, మామిడి చెట్టు క్రింద కూర్చుని, కునికిపాట్లు పడుతూ 'మామిడిచెట్టు క్రింద మేనేజర్' గా రూపాంతరం చెందినట్లుగా ఊహించుకుని వాట్సాఫీసీకరణ గురించి గట్టిగా ఆలోచించి, బలంగా గొంతు చించుకుని, అరిచి, చివరకు ఎలాగోలా వాట్సాప్ జ్ఞానోదయాన్ని పొందేశాడు. ఫైనల్‌గా ఆఫీస్ స్టాఫ్ అందరితో ఓ స్పెషల్ వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చెయ్యాలనే నిర్ణయాని కొచ్చాడు.

ఆఫీస్‌కి వస్తూన్న స్టాఫ్, చెట్టు క్రింద కూర్చున్న వరహాల్రావుని చూసి గాబరా గాబరాగా లోనికి పరుగులు తీసారు.

పదకొండు గంటలైనా గాని, మొత్తం స్టాఫ్ ఆఫీస్‌కి చేరుకోలేదు. తొమ్మిది గంటలకు రావాల్సినవారు, రెండు గంటలు ఆలస్యంగా ఆఫీస్‌కి చేరుకోవడం వరహాల్రావు హృదయాన్ని తీవ్రంగా కలచి వేసింది.

మరలా చాలా తీవ్రంగా ఆలోచించాడు.

దానికో వాట్సాప్ పరిష్కారాన్ని కనుక్కున్నాడు. క్రొత్తగా తీసుకోబోతున్న నిర్ణయాలతో 'కొత్త వరాహం'గా అవతరిస్తున్నందులకు

తనలో తానే తెగ ఆనందపడిపోయాడు.

స్టాఫ్ అందర్నీ వెంటనే పిలిచి, తన క్రొత్త నిర్ణయాల గురించి తెలిపాడు.

"వర్డ్స్ స్టాఫ్ చేసి, ఇక వాట్సాప్ మొదలు పెట్టండి" అనేది ఒక నినాదంగా ప్రకటించేసాడు. దానర్థం ఆఫీస్‌లో ఇంకెవరూ మాట్లాడకూడదు. ఏదైనా వాట్సాప్ ద్వారానే చెప్పాలి.

మేనేజర్ చీవాట్లు పెట్టాలనుకున్నా సరే చివరికి వాట్సాప్ ద్వారానే తిట్టాలి... ఈ విషయం స్టాఫ్ అందరికీ బాగా నచ్చింది. ఆ రకంగా వరహాల్రావు వాయిస్ వినే బాధ తప్పుతుందని, వరహాల్రావు ఫేస్ చూసే ఖర్మా ఉండదనేది వారి అవధులు లేని ఆనందానికి కారణమైంది.

వరహాల్రావు ఆఫీస్‌లో ఒక క్రొత్త అధ్యాయం మొదలైంది.


'వర్డ్స్‌లెస్ వాట్సాఫీస్' అవతరించింది.

ఆరోజు ఉదయమే వరహాల్రావు మొబైల్ నుండి స్టాఫ్ అందరికీ వాట్సాప్ సందేశం వెళ్లింది. ఆ రోజు వరహాల్రావు సెలవు పెట్టాడని దాని సారాంశం.

వరహాల్రావ్ రాకుండా పోయిన ఆ రోజున వారందరికీ దాన్నో ఓ పండుగలా సెలబ్రేట్ చేసుకోవాలని అన్పించింది. మూగవాడికి మాటలొచ్చినంత పనైంది. సంతోషానికి కొత్త భాష్యం చెప్పారు. ఎవరూ క్యారియర్లు మోసుకురాలేదు... హోటల్‌నుండి బిర్యానీ పార్శిల్స్ తెప్పించుకున్నారు. సరిగ్గా వారంతా కేరింతలతో గెంతులేస్తుండే సమయాన, వరహాల్రావు సెల్ నుండి మరో వాట్సాప్ సందేశం వేగంగా దూసుకొచ్చింది–

ఎవరేం చేస్తున్నారో ఉన్నపళంగా వారి సీట్లలో కూర్చుని, సెల్ఫీ తీసి, పంపించమని చెప్పాడు.

సెలవు పెట్టినా కూడా వదలడా అనుకుంటూ ఈసురోమని ఫైళ్లు ముందేసుకుని, పని చేస్తున్నట్లు ఫోజులిస్తూ ఫొటోలు తీసుకుని, వరహాల్రావుకి వాట్సాప్‌లో పంపించేసారు. నిజానికి సి.సి. కెమెరాలను ఆఫీస్‌లో బిగించి, దానిని తన మొబైల్ స్క్రీన్‌కి కనెక్ట్ చేసుకుని ఉంటే వరహాల్రావ్‌కి లైవ్ కవరేజీయే



దొరికేది...కాని వాట్సాప్ భాష మాత్రమే అతనికి అర్థమవుతుంది. అదీ అసలు సమస్య!

మరోరోజు పొరపాటునో స్టాఫ్ గ్రహపాటునో వరహాలరావు ఆఫీస్‌కి పది గంటలకే వచ్చేసాడు. అప్పటికి కూడా ఎవరూ సీట్లలో లేరు. గంట గడిచిపోయినా గాని ఎవరి జాడ లేకపోవడంతో–ఎవరెక్కడ ఉన్నారో ఉన్నఫళంగా సెల్ఫీలు తీసి పంపమని, వాట్సాప్‌లో సందేశాన్ని సర్క్యులేట్ చేసాడు.

వరహాలరావు సందేశం చేరటం ఆలస్యం – ఎవరికి వారే ఫొటోలను వాట్సాప్‌ద్వారా క్షణాల్లో వరహాలరావు సెల్‌కి పంపించారు.

ఒక్కొక్కటి చూసిన వరహాలరావు దిమ్మ తిరిగి పోయింది. ఎవరి సీట్లలో వారు కూర్చున్నట్లుగా వారు పంపిన ఫొటోలను చూసి ఖంగు తిన్నాడు. అనుమానమొచ్చి, తన గది నుండి బయటికి వచ్చి చూసాడు.

అన్ని సీట్లూ ఖాళీగా వున్నాయి. ఏ ఒక్కరూ కూడా సీటులో లేరు. కాని వాట్సాప్ ఫొటోలలో మాత్రం సీట్లలో బుద్ధిగా కూర్చుని... పనిచేస్తూ వున్నట్లుగానే ఫొటోలు తీసి పంపారు. వరహాలరావుకేమీ అర్థం కాలేదు. నెత్తిమీద పది వేళ్ళు పెట్టి ఒకేసారి గోక్కున్నాడు.

వారంతా ఏమయ్యారో... ఫొటోలు ఎలా పంపారో అనే ఆలోచనలతో బుర్ర వేడెక్కి పోయింది. పిచ్చిపిచ్చిగా అరవాలనిపించింది. కుక్కపిల్లలా వెరైటీగా ఏడవబోయాడు. కాని ఏదైనా రోజూ వాట్సాప్ ద్వారానే ఎక్స్‌ప్రెస్ చేయాలన్న విషయం గుర్తుకొచ్చి నోర్మూసుకుని మౌనంగా ఉండిపోయాడు.

అంతలోనే తేరుకుని మధ్యాహ్నం పన్నెండు గంటలకి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసాడు. ఆఫీస్‌లో లేకపోయినా ఉన్నట్లుగా ఎలా ఫొటోలు పంపిస్తారని నిలదీసాడు.

"మీరు ఎప్పుడైనా సడన్‌గా అడిగితే... లేటుగా వచ్చినపుడు ఇలా చూపించొచ్చని ముందు జాగ్రత్తగా షర్టులూ, డ్రస్‌లూ మార్చుకుని కొన్ని ఫొటోలు తీసుకుని ఉంచుకున్నాం సార్. అవే మీకు పంపాం!" ధైర్యం చేసి సుందరరావు అసలు విషయం చెప్పేసాడు.

వాట్సాప్‌ని ఇలా ఇంకో రకంగా కూడా వాడుకోవచ్చుననే విషయం తెల్సుకుని, నాలుక కరుచుకున్నాడు వరహాలరావు. తానంత అప్‌డేట్ కాలేకపోయినందుకు గాఢంగా చింతిస్తూ ఇలా చేసినందుకు పనిష్మెంట్ తప్పదని బెదిరించాడు. ఇదే అదనుగా స్టాఫంతా ఎదురు తిరిగారు. తామంతా మొబైల్ అస్త్రసన్యాసం చేస్తున్నట్లుగా ప్రకటించేసారు.


"మేమంతా మా స్వంత డబ్బులతో స్మార్ట్ ఫోన్‌లు కొనుక్కున్నాం... ఇవి మేం ఆఫీస్ నిమిత్తం ఎందుకు వాడాలి... వాట్సాపూ లేదూ గీట్సాపూ లేదు. అందరిలాగే మీరూ ఆఫీస్‌ని నడిపించండి."


వరహాలరావుకి విషయం అర్థమైపోయింది.

అర్థంతరంగా సమావేశాన్ని ముగించి, గదిలోనికి దూరిపోయాడు. చేసేదేంలేక ఎవరి సీట్లలోకి వారు తిరిగి వెళ్లి కూర్చున్నారు.

"హమ్మయ్య!... ఈ వాట్సాప్ పీడ విరగడయ్యింది. లేకుంటే రోజూ టార్చర్ పెట్టి చంపేస్తున్నాడు." ఒకరి గోడు!

"వాటర్ త్రాగటానికెళ్లినా వాట్సాప్‌లో చెప్పాలంట...టాయ్‌లెట్‌కెళ్లినా ఇన్‌ఫార్మ్ చెయ్యాలంట... వీడి బొంద! ఆఫీస్ పని ఇంకేమవుతుంది. వాట్సాప్ మెసేజ్‌లు టైప్ చేసుకో







వడంతోనే రోజు ముగిసిపోతోంది.” ఇంకోకరి కడుపుమంట!

“మాట్లాడితే వాట్సాప్ తెలుసా?... ఫేస్‌బుక్ తెలుసా? అంటుంటాడు. వీడి చచ్చు ఫేసూ వీడూనూ.” మరో ఉద్యోగి రుసరుసలు.

“వాట్సాప్ తిన్నగా వాడటం రాదు గాని జుకర్‌బర్గ్‌లా ఫోజులు కొడతాడు. బిల్‌గేట్స్ బావమరిదిలా బిల్డప్ ఇస్తాడు... ఫేస్‌వేస్టు వెధవాయనీ...” ఒక నారీమణి నసుగుడు.

అలవాటులో పొరపాటుగా ఎవరికి వారే వాట్సాప్‌లో టైప్ చేసేసి, వరహాల్రావు మొబైల్‌కి పంపించేసారు. వరహాల్రావుకి ఒక్కొక్క మెసేజ్, ఒక్కొక్క బుల్లెట్‌లా తన పైకి దూసుకు వచ్చినట్ల నిపించింది.




వరహాల్రావుకి ఆవేశం పెల్లుబికి, ఆయాసం ముంచుకొచ్చింది.

ఉద్యోగం వదులుకోవటమో, ఊరు వదిలి వేరొక చోటుకి ట్రాన్స్‌ఫర్ చేసుకుని వెళ్లి పోవడమో – ఏదో ఒకటి చెయ్యక తప్పదని డిసైడయిపోయాడు.... శరీరంలో లావాలా పెల్లుబుకుతున్న రక్తం, వరహాల్రావుని కుదురుగాఉండనీయటంలేదు.

ఇక ఆగదలుచుకోలేదు. మెసేజ్‌లతో స్టాఫ్‌పై వాట్సాప్ యుద్ధం ప్రకటించేసాడు.

“వాట్సాప్ లేకపోతే జీవితమే లేదు... వాట్సాప్ ఈజ్ వండర్‌ఫుల్. వాట్సాప్ మెసేజ్ ఈజ్ బ్యూటీఫుల్.”

“వాట్సాప్‌లో ఏం చెప్పినా అందంగా చాలా బాగుంటుంది.”

“వాట్సాప్– మనకెంతో జ్ఞానాన్నిస్తుంది... మనల్ని ఉన్నతీకరిస్తుంది. మనమెక్కడున్నా వెతుక్కుంటూ వస్తుంది. దెయ్యంలా వెంటాడు తుంది... అంతమాత్రాన భయపడనక్కర్లేదు. మనం దానిని కావాల్సిన విధంగా మలుచు కోవచ్చు.... వాట్సాప్ స్నేహితుల మధ్య బంధాల్ని నెలకొల్పుతుంది. అవి కొనసాగేలా చూస్తుంది... అనుక్షణం వారందర్నీ కలిపి ఉంచుతుంది... వాట్సాఫీసీకరణను ఆపేది లేదు. అందుకు సిద్ధంగా ఉండండి. మీరు వద్దన్నా కాదనా... అవునన్నా లేదన్నా... ఈ సంస్కరణ ఆగదు.”

వాట్సాప్ మెసేజ్‌లు వర్షంలా, పెను తుఫాన్‌లా వరహాల్రావు సెల్ నుండి విశృం ఖలంగా వెల్లువెత్తుతూంటే... ఏం చెయ్యాలో తెలీక తలపట్టుకున్నారంతా.


ఇంతలో మరో మెసేజ్ వచ్చింది.

“మీరు ఆఫీస్‌లోనే కాదు ఇంటిలో సైతం వాట్సాప్‌ను విరివిగా వాడండి. అందుకోసం ఓ స్మార్ట్ మొబైల్‌ను ఆఫీస్ ద్వారా ఇప్పించే ఏర్పాటు చేస్తున్నాను. అఫ్‌కోర్స్ ఊరకే కాదు... వడ్డీలేని అప్పు కోసం ఇప్పుడే బ్యాంక్ మేనేజర్ తోనూ, మొబైల్ షాపు ఓనర్స్‌తోనూ మాట్లాడా! మీకు నచ్చిన మొబైల్‌ను కొనుక్కోండి! వాట్సాప్‌తో కస్టమర్లనూ, ఫ్యామిలీ మెంబర్లనూ ఆకట్టుకోండి.”

పెనంలోనుండి పొయ్యి లోనికి పడినట్ల య్యిందనీ చింతిస్తూ... ఎదురుగా మలిసారి ప్రత్యక్షమైన వరహాల్రావును అయోమయంగా గుడ్లు తేలేసి మరీ చూస్తూ ఉండిపోయారు స్టాఫంతా!

కార్టూన్ సింబాలిక్ ముఖంతో తనలో తానే నవ్వుకుంటూ తన ఛాంబర్ వైపు అడుగులు వేసాడు వరహాల్రావు విజయగర్వంతో.

“బొమ్మాళీ... వాట్సాప్, నిన్ను వదలా...ఈ ఆఫీస్‌నూ వదలా... ఈ స్టాఫ్‌గాళ్లని వదలనే వదలా...” స్వగతంలో అనుకుంటూ తాపీగా తన సీట్లోకి వెళ్లి కూర్చుని కళ్ళు గట్టిగా మూసు కున్నాడు వరహాల్రావు... మరో కొత్త వాట్సాప్ ఫీచర్‌ను ఆఫీస్‌లో ఎలా అమలు చేయాలా అని ఆలోచిస్తూ!!!




లెక్క
DAYAKAR
దోపిడి అద్భుతంగా చేశాం -
మన అవుటవుజ్ లో లెక్క పెడదాం ఫ్రెండ్స్
డింగిరి! నువ్వు కాపలగా వుండు -
మేమందరం డబ్బు లెక్కిస్తాము
కొన్ని గంటల తర్వాత
నేను 30 లక్షలు లెక్కించా
32 లక్షలు
40 లక్షలు -
ఇంకా చాలా లెక్కించాలి
ఇడియట్స్! తెల్లవారింది
ఇంకా లెక్కించడం పూర్తి కాలేదు ....
...... న్యూస్ పేపర్ కొనడానికి బైటికి వెళ్ళండి -
ఎంత డబ్బు దొంగతనం జరిగింది
కరెక్ట్ గా తెలుస్తుంది




## కిక్కులో కక్కిన నిజం

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

తర్కారావ్ గొంతు సవరించుకుని- "అరవై ఏళ్ళ ఆనందరావ్, తన శ్రీమతిని కంటికి రెప్పలా చూసుకుంటున్నాడు. చూసుకోవడం అంటే అలా ఇలా కాదు, మొబైల్ స్క్రీన్‌కి గొరిల్లా గ్లాస్‌లా అంటిపెట్టుకుని



మరీ కనిపెట్టుకునుంటున్నాడు. అయితే, ఆమె గతం మొత్తం మరిచిపోయినా, ఆమెపై ఎంతో శ్రద్ధ చూపించేస్తున్నాడు. ఎంతలా అంటే, ఆమెకి స్నానం చేయించడానికి గాను ప్రత్యేకంగా ఓ మనిషిని పెట్టాడు. ఇల్లు డూప్లెక్స్ కావడంతో, ఆమె మెట్లు ఎక్కీ, దిగే శ్రమ లేకుండా... చిన్న ఎలివేటర్ చైర్ పెట్టించాడు... ఇలా ఆమెపై ఇంత ప్రేమ చూపించడానికి కారణం ఏవై ఉంటుందో... అని అతని బావమరిదికి తెగ అనుమానం కలిగింది. ఎందుకంటే, ఆమె ఇదివరలో, తీరిక దొరికినపుడల్లా ఆనందరావ్‌ని అనేక రకాలుగా తిడుతూనే ఉండేది.

ఆమె ఆ తిట్లతో అంత సంతృప్తి చెందనపుడు, అప్పుడప్పుడూ కాలో, చేయో చేసుకుంటేగాని ఊరుకునేది కాదు! అలాంటి భార్యపై ఇంత సడెన్‌గా ఇన్ని టన్నుల ప్రేమ ఎందుకు కురిపిస్తున్నాడో...అతను బుర్ర బద్దలు కొట్టుకున్నా విషయం ఏ మాత్రం అర్థమై చావడం లేదు... అందుకే ఎలాగైనా ఆ గుట్టు ఏవిటో తెలుసుకోవాలని... రాత్రి, పగలు తెగ ఆలోచించి ఓ పథకం వేశాడతను. అదేవిటంటే...ఆనందరావ్‌కి బాగా తాగించి, అతనంతట అతనే నిజం వాగేలా చేయాలనేది అతని ఆలోచన.

అనుకున్నదే తడవుగా తన పుట్టిన రోజని అబద్ధం చెప్పి... ఆనందరావ్‌కి మందు పార్టీ ఇచ్చాడు. ఆ పార్టీలో ఆనందరావ్ ఫూటుగా తాగేసాడు. ఆ తాగిన కిక్కులో ఆనందరావ్ కక్కిన నిజం విని, అతని బావమరిది తల తిరిగిపోయింది.

"ఇప్పుడు చెప్పు సుబ్బారావ్! గతం మర్చిపోయిన అతని భార్యపై ఆనందరావ్ అంత శ్రద్ధ ఎందుకు చూపుతున్నట్టు? అతని బావమరిదికి ఆనందరావ్ చెప్పిన నిజం ఏమై ఉంటుంది?" అడిగాడు తర్కారావ్.

"సింపుల్ సార్! ఇప్పుడు ఆమె గతం మర్చిపోయింది. కానీ ఇదివరలో ఆమె, అతను చెప్పినట్టు అస్సలు వినేది కాదు. కానీ గతం మర్చిపోయాక, ఇప్పుడు ఆనందరావ్ ఏం చెప్తే అది వేద వాక్కులా వింటోంది, దాంతో అతను అనుకున్నట్టే అతని భార్య మారిపోవడంతో ఆమెపై ప్రేమ పుట్టి, ఇలా రెట్టింపు శ్రద్ధ వహిస్తున్నాడు...అంతేనా సార్?" అడిగాడు నమ్మకంగా.

"కాదు తమరి బొంద! ఇదివరలో అతను ఆమెకి అబద్ధాలు చెబుతున్నాడనీ, జీతం కూడా సరిగా లెక్క చెప్పేవాడు కాదనీ, ఇలా అదనీ, ఇదనీ అనేక కారణాలతో ఆనందరావ్‌ని ఎప్పుడూ ఆమె తిడుతూ, అప్పుడప్పుడూ కొడుతూ ఉండేది. అయితే ఈ మధ్య ఆమె, అనుకోకుండా బాత్రూంలో జారిపడి గతం పూర్తిగా మర్చిపోయింది. దాంతో డాక్టర్ ఆమెకి పరీక్షలు వగైరా చేసి, ఆనందరావ్‌ని ఓదారుస్తూ, కంగారు పడనవసరం లేదనీ, పాత సినిమాల్లో చూపించినట్టు, మళ్ళీ ఎప్పుడైనా ఆమె తలకి దెబ్బ తగిలితే గతం గుర్తుకు వచ్చే అవకాశాలు కొంత వరకూ ఉన్నాయని చెప్పాడు... దాంతో ఆమె బాత్రూంలో కానీ, మెట్ల మీద నుండి కానీ, ఆ మాటకి వస్తే ఎక్కడి నుండీ పడి తలకి దెబ్బ తగిలించుకుని గతం గుర్తుకుతెచ్చుకోకుండా... అతను ఆమెని ఇలా గాజు బొమ్మలా చూస్తున్నాడని అతని బావమరిదికి చెప్పాడు.

అసలు నిజం తెలుసుకున్న అతని బావమరిదికి నవ్వాలో ఏడవాలో తెలియక తల పట్టుకున్నాడు. అదీ జరిగింది! నువ్వు చెప్పలేక పోయావు కనుక ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు" అని తర్కారావు చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా?!..." అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావ్.

# కాకిచమ్మలు



భాగవతుల భారతి,
8121712950

**"అమ్మా! పేస్ట్ లేదమ్మా!"**


**"అమ్మా బాత్రూమ్‌లో షాంపు, సోపూ లేవమ్మా!... రెండు రోజులక్రితమే రావాల్సిన సరుకులు రాలేదామ్మా ?!"**

**పొద్దున్నే కొడుకో ప్రక్క , కూతురో పక్క అరుస్తున్నారు తల్లి నాంచారి మీద.**

**"అబ్బబ్బ! మీ కాకి గోల ఆపండి! కాకిచమ్మల వాళ్ళు ఇంట్లోనే ఉన్నారుగా!... అందుకే రెండు రోజులు క్రితమే రావాల్సిన సరుకులు కూడా ఆగిపోయాయ్!" అంది నాంచారి.**

"ఆగాగు!... కాకిచమ్మలు అనే పదం నీ నోటి నుండి చాలాసార్లు విన్నాం కానీ... ఎప్పుడూ స్కూల్ బిజీలో పెద్దగా పట్టించుకోలేదు. కాకిచమ్మలు అంటే ఏమిటీ? అవి మన ఇంట్లో ఎలాఉన్నాయమ్మా?" అడిగింది నాంచారి కూతురు స్మైలీ నందూరి ఎంకిలా నడుం మీద వయ్యారంగా చేయిపెట్టుకుని.

"అమ్మా! కాకిచమ్మలు- ఏ విగ్రహవాక్యం?... కాకి కొరకు చమ్మలా? కాకి కోసం చమ్మలా? కాకి లాంటి చమ్మలూ ఇంకా.... ఏం సమాసం?" అప్పుడప్పుడే తెలుగు సంధులు, సమాసాల భారతికి నీరాజనాలర్పిస్తున్న కార్యక్రమంలో భాగంగా చింపూ అడిగాడు.




"ఆc!... కాకి వలన చమ్మలు, కాకి వైన చమ్మలు!" అంది నాంచారి రోషంగా.

"అంటే నన్నేగా!? అనేదీ! నన్ను కాకితో పోలుస్తావా? హ్హు!"అంటూ పేపర్ తీసుకుని లోపలికి పోయాడు రామచంద్రమూర్తి.

"అర్థమైందని తెలిసిందిగా!" మూతి మూడు వంకర్లు తిప్పింది నాంచారి, భర్తని చూస్తూ.

తల్లిదండ్రుల వంక మార్చిమార్చి చూసారు పిల్లలు.

"అమ్మా! కాకిచెమ్మలు అంటే? ఏంటి? అలాగే పిచ్చిక చెమ్మలు, చిలుక చెమ్మలూ ..." కొడుకు ప్రశ్నల పరంపర ఆపేసి...

"చింపూ! కాకిచెమ్మలు కాదు... కాకిచమ్మలు ఒక్కో పక్షికీ ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. కాకి మానసికంగా, శారీరకంగా తీవ్రఅస్థిమిత మైన ప్రాణి. ఓ చోట వాలాక, క్షణం కూడా నిలకడ లేక ఖ్ఖ్.. ఖ్ఖ్... అనుకుంటూ, కదిలిపోతూనే ఉంటుంది. తన శరీరంలోని ప్రతీ అవ యవం, క్షణం కూడా ఆగకుండా కదిలిస్తూనే ఉంటుంది."

"అందుకని ఈ లక్షణాలు మనుషుల్లో మాసికంగా, శారీరకంగా ఎవరిలో కనిపించినా, ఆమె కాకిచమ్మలదీ, వాడు కాకిచమ్మలవాడు అని, మా బామ్మ... ఆ తర్వాత మాతరం వారూ,సామెతగా వాడగా విన్నాను!" అంది నాంచారి.

"మరి మనింట్లో ?...." అర్థోక్తితో ఆపేసిన పిల్లలను అదిలించి.. భర్తవంక గుర్రుగా చూసింది నాంచారి.

ఆఫీసుకు వెళ్ళిపోయినప్పుడు ఎలా ప్రవర్తించేవాడో తెలీదుగానీ... కొన్నాళ్ళుగా కరోనా లాక్‌డౌన్‌లో వర్క్ ఫ్రమ్ హోమ్‌లో భర్తను గమ నించిన నాంచారికి పూర్వకాలములో కాకిచమ్మలు సామెత గుర్తుకు వస్తూనే ఉంది ప్రతిక్షణం.

నేటి డాక్టర్ లు,సైకాలజిస్ట్ లు man of the mood, woman Of The mood, Sycic problem, Harmon disease అని ఎన్ని పేర్లతో పిలిచినా, చెప్పినా, నాంచారికి మాత్రం, పూర్వం తాతమ్మ, బామ్మల కాలంనాటి, అచ్చతెలుగులోని కాకిచమ్మలే మనసులో ప్రింట్ అయ్యాయి. భాష ఏదైనా భావం ఒకటే అని నాంచారి ప్రగాఢ విశ్వాసం. కొందరు డాక్టర్స్, లాయర్స్‌లోనూ ఇంకా పెద్ద పెద్ద వాళ్ళలో కూడా ఉంటాయ్ మూడ్స్ లక్షణాలు... వాళ్ళుమాత్రం అన్నిటికీ అతీతులు కారుగా! అనుకుంటుంది నాంచారి.

ఇక అప్పట్లో కరోనా గురించి అతిభయంతో బిగుసుకుపోయిన రామచంద్ర మూర్తి, ఎవర్నీ ఇంటికి రానీలా... వచ్చినా, వాళ్ళు కూర్చుని వెళ్ళాక...

"నాంచారీ! అదిగో ఆ సోఫాకవర్లు తీసేసి ఉతికేసేయ్!... సానిటైజర్ జల్లేయ్!" అని పుర మాయింపు.

సరేలే రోజులు బాగాలేవు.. జాగ్రత్త కోసం

అని సరిపెట్టుకుంది. భర్తలో అస్థిమితం, మొదలవటం గమనిస్తోంది. ఆఫీసులోనూ ఇలాగే ఉండేవారా?

కాసేపు కంప్యూటర్ ముందు కూర్చుని, పని మొదలెట్టి...

ఛ! చేయలేకపోతున్నా... అని లేచి, అటూఇటూ తిరిగి ఫోన్ తీసి–

"అఁ! ముస్తఫా ఏంటి సంగతీ?! గంటలోవచ్చి ఆఫీసు ఫైల్ తీసుకెళ్లు." అని మళ్లీ లేచి కంప్యూటర్ ముందు కూర్చుని... మళ్లీ లేచి... మళ్లీ ఫోన్ తీసి–"ఇదిగో ముస్తఫా ఎక్కడున్నావ్? కచ్చితంగా గంటకల్లా వస్తేనే ఫైల్ ఇస్తా లేదంటే నువ్వు ఎంత బ్రతిమాలినా ఇవ్వను!" అని ఫోన్ పెట్టేసి... కంప్యూటర్ దగ్గరకు వెళ్ళి, మళ్ళీ ఫోన్ తీసుకుని...

"ఎవరూ!? సరుకులు కట్టే పుల్లారావా? నిన్న సరుకుల లిస్టు ఇచ్చాగా! హోమ్ డెలివరీ ఎన్నింటికి? టైం పడుతుందా? ఐతే మాకువద్దు, నువ్వు ఆ టైంలో రావద్దు. నేను పడుకుంటా... తలుపుకొట్టద్దు. సరుకులు నాకక్కర్లా... తీసుకురాకు! వేరే వాళ్ళకి చెప్పాలే ఫో... హలో శ్రీనూ! ఇంటికి సరుకులు కావాలి... నీకు తెలుసుగా కరోనా రోజుల నుండి నాకు భయం వదల్లేదు కాబట్టి... ఎంతజాగ్రత్తగా ఉంటున్నానో... ఎప్పుడు తెస్తావ్?... సరే ఐతే ఓకే!" ఫోన్ పెట్టేసాక...

నాంచారి "ఏమండీ! ఇల్లు కదలకుండా అన్ని పనులూ ఫోన్ మీదనే జరుగుతున్నాయ్‌గా ఐనా ఆ టైం ఈ టైం ఏంటండీ? ఎప్పుడోఅప్పుడూ తెస్తారుగా అన్నిటికీ ఎందుకా రుసరుసలు?" అంటుంది.


"నువ్వు ఆ గ్లాస్ చెంచా సరిగా కడగలా? నాకు టీ వద్దు."

"కూరగాయలమ్మి మాస్కు పెట్టుకోకుండా వచ్చింది....చూసావా? కూరగాయలు  కొనకు. ఆమె చిల్లర ఇచ్చిందా? నోట్లా? ఆ డబ్బులు కడిగావా? కూరగాయలూ, డబ్బులూ కూడా బకెట్‌లో ఝూడించాలి ఇలా! డబ్బులతో కూడా కరోనా వస్తోందిట...అఁ!..."

"కరోనా పోయింది కదండీ...ఆ భయంలోంచి ఇంకా బయటికి రాకపోతే ఎలా?"

"ఎక్కడ తగ్గిందీ?! ఇదిగో మళ్ళీ మొదలై హైదరాబాదులో400 కేసులు






వచ్చినాయిట. పేపర్ చూస్తే తెలుస్తుంది...”

ఇలా భర్త కాకిచమ్మలతో విసిగిపోయిన నాంచారి సెల్‌ఫోన్ ఓపెన్ చేసి, వాట్సప్ గ్రూప్ లోకి వెడితే... 'శ్యామ్! డిలిటెడ్ యు!' అని ఉంది.

అయ్యో ఎందుకిలా? వెంటనే ఫోన్ చేసి...

“ఏంటిదీ? శ్యామ్‌గారూ!... ఇన్ఫర్మేషన్ లేకుండా గ్రూప్‌లోంచి తీసేయటం? మాకు చెప్పాలిగా!”

అవతల నుండి శ్యామ్– “నిన్న ఎంకట సుబ్బయ్య పెట్టిన జోక్‌కి రెండు నవ్వు ఎమోజీలు పెట్టారుగా! అందుకే తీసేసా!” అన్నాడు.

“అదేమిటీ!?జోక్స్ పంచుకునేదెందుకు నవ్వుకోటానికేగా!? దీనికే...” నాంచారి మాట పూర్తి కాలా... “నాతో వాదించకండి... ఫోన్ పెట్టేయండీ!” అన్నాడు.

అవాక్కయి పోయిన నాంచారి... ఇంకో గ్రూప్ ఓపెన్ చేసింది అందులోనూ...

“యుఆర్ డిలిటెడ్!” అని ఉంది.

“ఏమండీ పంకజ కస్తూరిగారూ! నన్ను తీసేసారేం?” అడిగింది.

“ఎవరు ఎన్నిమెసేజెస్ పెట్టినా... మీరు స్పందించటం లేదుగా! కనీసం నవ్వు ఎమోజీయైనా పువ్వు ఎమోజీయైనా పెట్టాలిగా... వాళ్ళు కష్టపడి పెట్టేదెందుకు?”

నోటిమాట మూగ బోయిన నాంచారి “అదికాదండీ...”అనే లోపే– “నో!...నాకేం చెప్పక్కర్లా!” ఫోన్ పెట్టేసింది పంకజకస్తూరి.

'ఏమిటిదీ? రెస్పాన్స్ ఇచ్చినా... ఇవ్వకపోయినా తంటానేనా? వీళ్ళకీ కాకి చమ్మలేనా? అదేనేమో!' మనసులో అనుకుంది నాంచారి.

ఇంతలో కుయ్ కుయ్ మంది సెల్...

“యుఆర్ యాడెడ్ దిస్ గ్రూప్!” అని వచ్చింది.

'తమరెవరు నాయనా? వేరే గ్రూప్! ఇది కూడా 'కాకిచమ్మల' గ్రూపేనా?... అందరికీ అవే చమ్మలు...' అనుకుంది స్వగతంలో.

'ఛ!” అని తలవిదిలించి ఫోన్ చేసి– “సుధా! ఈ రోజు భోజనానికి వస్తానన్నావ్?! నీకోసం వంట చేసా! నీకు ఆటో సమస్య లేదు. సొంత వాహనమే కాబట్టి, తొందరగా వచ్చేయ్! వెయిట్ చేస్తున్నా!” అంది నాంచారి.

“నిన్న వస్తా అన్నాను కానీ... ఇవ్వాళ రావట్లేదు... భోజనం కోసం ఇంటింటికి తిరగటం నాకేం పనీ?!” అంది విసురుగా సుధ.

“నిన్న బానే ఉన్నావుగా! ఇవాళేమయిందే? నిన్నే చెబితే బాగుండేదేమో?!” నాంచారి మాట పూర్తి కాలా...

“నిన్న బాగుంటే ఇవాళ బాగుండాలని రూలా? బోడి భోజనం మాయింట్లోనే చేస్తా!” ఫోన్ పెట్టేసింది.

నాంచారి ఖంగుతింది.

భోజనం బోడిదా?... ఎలా? బొచ్చు ఉండదనా? అయినా దాన్ని నేనేం అనలేదే!? సుధకీ కాకిచమ్మలేనా?


అవునూ! ప్రొద్దున పిల్లలు ఏవో లేవన్నారూ! పేస్టూ, సోప్, షాంపూ... షాపు అతను పంపలేదే!' అనుకుంటూ ఫోన్ చేసి...

“మేము ఫలానా అండీ! సరుకులు పంపుతామని రెండు రోజుల క్రితమే చెప్పారు. ఇంకా పంపలేదు!” అడిగింది నాంచారి.

“ఫలానా టైంకే పంపండి. లేకపోతే వద్దన్నారుగా సారుగారు! ఆయన టైంకి మాకు కలవలేదు.” అని నసిగాడు షాపువాడు.

“పోనీ ఇప్పుడు పంపండీ!” నాంచారి అడిగింది.

“చూద్దాంలేమ్మా! చీటీ ఎక్కడ పారేసారో! చూస్తాలేమ్మా!” ఫోన్ పెట్టేసాడు షాపతను. కస్టమర్ తో సౌమ్యంగా మాట్లాడాలి కాబట్టి,



సౌమ్యత గొంతులో తెచ్చిపెట్టుకుని...

"నేను తీసుకురాను!" అని చెప్పాడనిపించింది... అంటే!... వీడికి కూడా...???

"అమ్మా! అమ్మగారూ!" అని పిలుస్తున్నట్లు అనిపిస్తే బయటికి తొంగి చూసింది నాంచారి.

పనిమనిషి- "రేపట్నించీ పని మానేత్త న్నానమ్మ గారూ!"

"ఎందుకనీ?... నిన్ననేగా పెంచిన జీతం ఇచ్చాగా మళ్ళీ ఇవేం... కాకి... " మింగేసింది నాంచారి.

"మా ఆయన వద్దన్నాడమ్మగారూ!వత్తా!" అని వెళ్ళిపోయింది.

పాలవాడూ అంతే! అయ్యో ఇదంతా సామాజిక మానసిక సమస్యగా ఉందే!

కాసేపున్న గుణం, మూడ్ ఇంకాసేపు ఉండదేం?! మరీ సత్యసంధులేం కానక్కర్లా, ట్రీట్మెంట్ లేని సమస్య! ఇదీ ఓ సమస్యే! అని కూడా తెలీని సమస్యా?! అనుకుంది నాంచారి.

"అమ్మా! పొద్దున నాకు ఫ్రైడ్ రైస్ చేస్తానన్నావూ! చేయలేదా?" స్కూల్ నుంచి వచ్చిన చింపూ అడిగాడు.

"అమ్మా!... నాకు ఎగ్‌సేమియా చేస్తానన్నావూ? చేసావా!?" స్మైలీ కేకేసింది.

"చేయలేదు!" నాంచారి అరిచింది.

"ప్రొద్దున్న చేస్తానన్నావ్!" పిల్లలు అరిచినట్లు అడిగారు.

"ప్రొద్దున చేస్తానన్నాను. ఇప్పుడు చేయనంటున్నాను... ఐతే ఏంటీ?!" కోపంగా అరిచింది నాంచారి.

"మరెందుకు చెప్పావ్?..." పిల్లలిద్దరూ కోరస్‌లో అరిచారు.

"ఆc... అప్పుడు చెబితే?..." అని ఆగి ఓ క్షణం ఆలోచించింది... 'నాకూ కాకి....' వెంటనే నవ్వు తన్ను కొచ్చింది.

అంతే! సోఫాలో కూలబడి... ఫెళ్లుమని నవ్వటం మొదలెట్టింది... ఇల్లు అదిరిపోయే నవ్వుతో దద్దరిల్లింది. నవ్వీ నవ్వీ... సోఫాలో కూర్చోలేక, క్రింద చతికిలబడి దొర్లేస్తూ, కడుపుచేత్తో పట్టుకుని నవ్వేస్తోంది.

తను ఎందుకు నవ్వుతోందో పిల్లలకీ, భర్తకీ తెలిసే అవకాశం లేక వాళ్ళు బిక్కుబిక్కుమని చూస్తున్నారు.

## హాస్యానందం సౌజన్యంతో

## కె.బి.ఎన్ కాలేజి విద్యార్థులకు కార్టూన్ శిక్షణా తరగతులు

**అం**దమైన భావాలకు అంతే అందమైన చిత్రాలు తోడైతే చక్కటి హాస్యం పుడుతుంది. ఆ కొంటె చిత్రాలు చూసినవారి పెదవుల మీద చిరునవ్వు తొణికిసలాడుతుంది. మనసు నిండా ఆలోచనలు మరింత ఉత్సాహం సాధించాలన్న తపన ఉన్న యువతరం ఈ వ్యంగ్య చిత్రాలు వేస్తే ఎలా ఉంటుంది? కొత్త ఆలోచనలకు మరింత పగులు పెడితే ఇంకా ఎంత బాగుంటుందో కదా!

సరిగ్గా ఇలాంటి ఆలోచనే చేసింది మన హాస్యానందం. కాలేజీ విద్యార్థులను కార్టూనిస్టులుగా తీర్చిదిద్దాలనే ఉత్తమ ఆశయంతో విద్యార్థులకు కార్టూన్ శిక్షణ తరగతులు నిర్వహించాలని నిశ్చయించింది. ఇందులో భాగంగా విజయవాడలోని కాకరపర్తి భావ నారాయణ కళాశాల (KBN కాలేజీ) డిగ్రీ విద్యార్థులకు వారం రోజులపాటు కార్టూన్ శిక్షణా తరగతులు ఉచితంగా నిర్వహించింది. సెప్టెంబర్ 20 నుంచి 27 వరకు జరిగిన ఈ శిక్షణా తరగతుల్లో 30 మంది విద్యార్థులు శిక్షణ పొందారు.









హాస్యానందం ఎడిటర్ శ్రీరాముగారు, ప్రముఖ కార్టూనిస్టులు శ్రీ నాగిశెట్టి గారు, శ్రీ బొమ్మన్, శ్రీమురళీధర్, శ్రీమతి పద్మగార్లు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించి, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

కార్టూన్ అంటే ఏమిటి అనే అంశంతో మొదలుపెట్టి కార్టూన్ కి ఎంచుకోదగిన సన్నివేశం, కార్టూన్‌లో ఉండే బొమ్మలు, వాటి నేపథ్యం, అందులో ఉండాల్సిన చిత్రాలు, బ్రష్ లేదా పెన్ పట్టుకోవాల్సిన విధానం, రైటప్ రాసే విధానం, అందులో తీసుకోవలసిన జాగ్రత్తలు.... ఇలా కార్టూన్‌కు సంబంధించిన ప్రతి సూక్ష్మ అంశాన్నీ రిసోర్స్ పర్సన్స్ అత్యద్భుతంగా విద్యార్థులకు వివరించారు.

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావుగారు, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీ పి.ఎల్ రమేష్ గారు, డాక్టర్ వెంకటేశ్వరరావుగారు, IQAC కోఆర్డినేటర్ డాక్టర్ జి.కృష్ణవేణి గారు, శ్రీమతి ఒ.శైలజగారు, శ్రీమతి వి.శైలజగారు తదితరులు కాలేజీ పక్షాన కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు.

హాస్యానందం సౌజన్యంతో కేబీఎన్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (KOSA) మరియు యు.జి.సి ఉమెన్ స్టడీ సెంటర్ ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించాయి.


# కా.కా.క.క.

## (కాకతాళీయ కార్టూన్ల కథా కమామీషు)



**ఒ**క కార్టూను కనీసం పదిసార్లు పది సంవత్సరాలలో పునరావృతం అవడం నేను ఈ 45 సంవత్సరాలలో గమనించాను. ఒకే కార్టూన్ని పదిమంది కార్టూనిస్టులు కొద్ది మార్పులతో గీయడం కూడా జరుగుతుంది. చాలామంది అది ‘కాపీ’ కార్టూను కదా అంటారు. అలా అనడానికి వీలు లేదు. ఎందుకంటే ఒకే ఐడియా ఇద్దరు ముగ్గురు కార్టూనిస్టులకు రావడం సహజమే! అది ‘కాకతాళీయం’ మాత్రమే! కానీ మక్కీకి మక్కీ కాపీ చేసి గీస్తేనే అది ‘కాపీ’ కార్టూనవుతుందని  నా అభిప్రాయం!




కాకతాళీయంగా గీసిన కార్టూన్లకు ఉదాహరణ ఈ శీర్షిక! ఎవరు ముందు గీసారు? ఎవరు వెనుక గీసారు? అని కాకుండా ఇద్దరు కార్టూనిస్టులు ఒకే ఐడియాని ఎలా ప్రజెంట్ చేశారో తెలియజేయడమే ఈ శీర్షిక ఉద్దేశం!

# ఎవరి కోసం?

**-బుద్ధవరపు కామేశ్వరరావు, 98480 47322**

“ఏరా! ఈ మధ్య కాలేజీల వద్ద తిరుగుతున్నావుట?... అమ్మాయిల కోసమా?”

“కాదు డాడీ! ‘విద్య’ కోసం!”

“ప్రతీ రోజూ గుడికి కూడా వెళ్తున్నావుట! ఎవరికోసం?”

““పూజ’ కోసం!”

“మరి, పూల మార్కెట్‌కి దేనికో?”

“ ‘రోజా’ కోసం డాడీ!”

“ఆ కిరాణా కొట్టు వద్దకు...?”

“ ‘సబీనా’ కోసం!”

“మ్యూజిక్ స్కూల్‌కి......?”

“ ‘కీర్తన’ కోసం!”

“ఆ డాన్స్ స్కూలుకి ఎందుకు?”

“ ‘నర్తన’ కోసం!”

“డ్రాయింగ్ స్కూల్ వద్ద పడిగాపులు...?”


“‘రేఖ’ కోసం!”

“రవీంద్రభారతి వద్ద..???”

“ ‘కళ’ కోసం!”

“ఆ బట్టల షాపు వద్ద ఏం పని ?”

“ ‘ఆరణి’ కోసం!”



“తరచూ రైల్వే స్టేషన్‌కి ఎందుకో?”

“ ‘గౌతమి’ కోసం!”

“మరి సినిమా హాలుకి...?”

“ ‘అరుంధతి’ కోసం!”

“సరేకానీ, ఇంటికి రాకుండా ఇలా బయట తిరిగేది దేనికోసమో?”

“ ‘శాంతి’ కోసం డాడీ!”

“ఆc......”




## హాస్య బ్రహ్మలు

ప్రభాకర్ అంతోటి



# రాళ్ళపల్లి

**1945** ఆగస్టు 15న అనంతపురంలో జన్మించిన రాళ్ళపల్లి చిన్నతనం నుండే నాటకాలు వేసేవారు. తొలినాళ్ళలో కొన్ని చిత్రాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించినా 'నాగమల్లి' చిత్రంతో ఆయనకు హాస్యనటుడిగా గుర్తింపు వచ్చింది. తనికెళ్ళ భరణి, రాళ్ళపల్లి గురుశిష్యులుగా అనేక ప్రదర్శనలు ఇచ్చారు. తన ప్రతి పుట్టినరోజునాడు ఒక కళాకారునికి యాభైవేలు నగదుతో పాటుగా సన్మానాన్ని అందించిన గొప్ప మనసున్న కళాకారుడు రాళ్లపల్లి.

ఎన్నో నాటకాలు రాసారు. ఆ నాటకాలన్నిటికీ తానే దర్శకత్వం వహించారు. అలా తనలోని నటుడ్ని తెరపై ఆవిష్కరించాలని దర్శకుడు ప్రత్యగాత్మకు ధైర్యంగా ఒక లేఖ రాసారు. 'నేను అంత ఎత్తు కాదు. అందగాడ్ని కాదు. కాని పదిహేడేళ్ళ నాటకానుభవం వుంది. హీరోగా పనికిరాను. కాని ఏ పాత్ర ఇచ్చినా చేస్తా' అన్న తమాషా ఉత్తరాన్ని చూసి ప్రత్యగాత్మ 'స్త్రీ' చిత్రంలో తొలి అవకాశమిచ్చారు. అప్పటినుండి ఆయన ఒకవైపు నాటకాలు, మరోవైపు సినిమాల చేస్తూ బిజీ అయిపోయారు.

భుక్తి కోసం సినిమా. ఆత్మసంతృప్తి కోసం నాటకాలు వేస్తున్నానంటూ చెప్పే ఆయన నిజంగా కర్మయోగి. 8,000నాటకాలు, 850చిత్రాల్లో నటించారు.




## కొత్త పుస్తకం!




వేస్తూ ఉంటేనే గీత డెవలప్ అవుతుంది అని చాలా మంది కార్టూనిస్టులు నిరూపించారు. ఎప్పటి నుండి వేస్తున్నారో కానీ రవిశంకర్ అవధానం గారు కూడా అదే పనిలో ఉన్నారు. రోజుకో మామిడిపండు ఇవ్వకుండా ఒకేసారి మామిడిపళ్ళ బుట్ట ఇస్తే ఎలా ఉంటుందో అలాగే ఉంది వీరి కార్టూన్ల పుస్తకం **Haasyaavadhanam** చదువుతుంటే. కొన్ని కార్టూన్లు చూస్తుంటే పాఠకుల నాడి భలే పట్టారే వీరు అనిపిస్తుంది. క్యాప్షన్స్ ఇంగ్లీషులో ఉన్నా వీరి కార్టూన్లలో తెలుగుదనం కనిపిస్తుంది. కార్టూన్లు వేయటం కూడా అవధానం లాంటిదే అని వీరు పెట్టిన పుస్తకం పేరు చెప్తోంది. ఈ పుస్తకం కావలసిన వారు www.amazon.in ద్వారా ఆర్డర్ చేయవచ్చు.

**-హరికృష్ణనాగేశ్వరం, కార్టూనిస్ట్, 9951817518**




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె. ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే యిచ్చి ఇందు పెళ్ళి చేయాలనుకుంటుంటాడు. ఆంధ్ర కుర్రాడు చందుని ఇష్ట పడుతుంది ఇందు. అయితే ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే ఇందునిచ్చి పెళ్ళి చేయాలనుకునేందుకు కారణం వంద సంవత్సరాల గతంలోకి వెళ్ళాల్సిందే... అలా వెళ్ళాక... సుబ్బారావు. అప్పన్నలు పోలీస్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వెళతారు. గోల్కొండ కోట దగ్గర్నుంచి ఒక పొట్టి వ్యక్తి వీళ్ళను వెంబడిస్తుంటాడు. సుబ్బారావు, అప్పన్నలు ఒక పార్టీకి వెళతారు. అక్కడోహత్య జరిగి, ఒక నక్లెస్ దొంగిలించబుతుంది... పోలీసులు ఎన్క్వైరీ చేస్తుంటారు.

**"ఛీ...ప్రేమికులను కలిపి కాస్త పుణ్యం కట్టుకోరా అంటే, ఏంటి నీ ఏడుపు?"**

**"అరేయ్! నేను విడాకుల లాయర్ని... కలపడం అంటే... కాకరకాయ కూర చేయడమంత కష్టం! అదే విడగొట్టడమంటే నాకు విందుభోజనం తిన్నంత సులభం. కావాలంటే చెప్పు... నీ పెళ్ళి అయ్యాక, గొడవలేమైనా వస్తే రా... స్నేహితుడివి కాబట్టి ఫీజు తీసుకోకుండా విడాకులిప్పిస్తా!" అన్నాడు రామం.**

**"పెళ్ళే అవలేదురా మగడా అంటే... విడాకులిప్పిస్తాను అంటున్నాడు, వీడెవ డండీ బాబూ!..." అని చిరాకు పడుతూ, రచన వంక చూసాడు చందు.**

ఆమె ఇంకా ఫ్లాష్ బ్యాక్ నుండి వెనక్కి రాలేదు. ఇంటి పైకప్పు చూస్తూ ఏదో ఆలోచిస్తోంది.

రామం, తన భార్య రచనను భుజం పట్టుకుని కాస్త కదిపాడు. ఆమె, ఈ లోకం లోకి వచ్చీ రాగానే– "ఇంతకూ ఆ 56 వజ్రాలున్న నగ ఎక్కడుంది?" అని అడిగింది.

"ఇంత ఫ్లాష్‌బ్యాకూ విని... నా ప్రేమ గురించి అడక్కుండా, ఆ నగ గురించి అడుగుతావా?"అన్నాడు చందు చిరుకోపంగా.

"చెప్పు...నగ ఏమయ్యింది?..." మళ్ళీ అడిగింది రచన.

✦✦✦

ఇందు, ఆమె తల్లి చెప్పింది మొత్తం విని...

"అంటే... ఈ ఫ్లాష్‌బ్యాక్‌లో మనకు సంబంధం ఉన్నవాళ్ళు ఎవరు? ఆ అప్పన్న, బ్రిటీషర్స్ కలిసి ప్లాన్ చేసి... 56 వజ్రలున్న నగను దొంగిలించారు కదా! దాని గురించి ఇన్వెస్టిగేషన్ చేసిన సుబ్బారావా?"

"సుబ్బారావు గారే మీ ముత్తాత అని ఎలా గుర్తుపట్టావ్?"అడిగింది ఇందు తల్లి సంజీవని.

"ఏ విషయమైనా సరే తాడోపేడో తేల్చుకునే దాకా వదిలిపెట్టరు నాన్న. సరిగ్గా ఆ మెంటాలిటీకి సూటయ్యే పాత్ర సుబ్బారావు గారు. అందుకే డౌట్ వచ్చింది." అంది ఇందు.

తల్లి... కూతురి వంక మెచ్చుకోలుగా చూసింది.

"మరి... నాన్నకు ఆంధ్ర వాళ్లంటే ఎందుకు కోపం? మా ముత్తాత ఆంధ్ర నుంచే కదా వచ్చారు?" అంది ఇందు.

"ఆ సమయంలో, ఆంధ్రా ప్రాంతం అంతా మద్రాసు ప్రెసిడెన్సీ కింద... అంటే బ్రిటీష్ వారి కింద ఉండేది. సుబ్బారావు గారికి ఎవరి మీద, ఎవరికి కంప్లైంట్ ఇవ్వాలో అర్థం కాలేదు. ఆంధ్రావాడైన అప్పన్న, బ్రిటీష్ వారికి సహాయం చేసి ఆ దొంగతనం చేయడం... సుబ్బారావు గారికి నచ్చలేదు. పైగా, బ్రిటీష్ వారితో కలిసి తనను ఓ ఆటపట్టించడం... అసలే నచ్చలేదు... అసలు బ్రిటీష్ వారితో పోరాటం చేయకుండా... వాళ్ల కింద పని చేయడం, వారికి తొత్తులుగా పనిచేయడం నచ్చలేదు. ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి... కుటుంబాన్ని హైదరాబాద్‌కు మార్చి, సైకిళ్ళు అమ్మే దుకాణం పెట్టుకొని, మరో పక్క ఆ నగను గురించి ఇన్వెస్టిగేట్ చేస్తూ ఉండి పోయాడు."

"ఓహో! అసలు నాన్నకు ఈ ఆంధ్ర-తెలంగాణ లొల్లి ఇలా పట్టుకుందా అమ్మా? అక్కడి వారు-ఇక్కడి వారు పెళ్లిళ్లు కూడా చేసుకోకూడదు అనుకునేట్లు ఇలా ఆలోచించడానికి బీజం ముత్తాతలనాడు పడిందా! అయితే ఈ పాటికి రక్తంలో, డీ.ఎన్.ఏ లో కలిసిపోయి ఉంటుంది. మారడం కష్టమేమో!..." అంది ఇందు నిరాశగా.

"మార్చే ప్రయత్నం చెయ్యాలి... లేదంటే ముందు తరాలకి ఇదే పైత్యం ఉంటుంది. ఆ అబ్బాయి చందు, నీకు ఈడూ జోడు. పైగా, నిన్ను ప్రేమిస్తున్నాడని కూడా అర్థం అవుతోంది. ఈ పెళ్ళి జరిగితే... చిరుతపులులు, ఎలుగుబంట్లు రాని సమయంలో మీ నాన్నను తిరుపతి కొండ ఎక్కించి... పొర్లుదండాలు పెట్టించి, తలనీలాలు ఇప్పిస్తా.." అని అక్కడికి అక్కడ మొక్కు మొక్కింది సంజీవని.


"ఇంతకూ ఆ 56 వజ్రాలున్న నగ ఏమయ్యిందో సుబ్బారావు తాతయ్య కనిపెట్టారా?" అంది ఇందు.

"లేదమ్మా!... ఆ నగ ఏమయ్యిందో తెలియదు!" అంది సంజీవని.

"ఆ నగ ఎక్కడుందో నాకు తెలుసు!" అన్నాడు సుబ్బు.

అప్పటిదాకా నిజాం రాజ్యంలో, వికారాబాద్ అడవుల్లో, ట్రైనింగ్ క్యాంపులో ఫ్లాష్ బ్యాక్‌లో ఉండిపోయిన మీసాల వీసాచారి ఉలిక్కిపడ్డాడు.

"నగ...వజ్రాల నగ... ఏది? ఏది? ఎక్కడ? ఎక్కడ?" అన్నాడు వీసాచారి.



"ఆ 56 వజ్రాలున్న నగ కోసమే...ఇందును కిడ్నాప్ చేయించాలని ప్లాన్ చేసాను."అన్నాడు సుబ్బు, వీసాచారితో.

బక్క పల్చగా, బట్టతలతో ఉండే మీసాల వీసాచారి తన బట్టతల ను తడుముకుంటూ... "నాదో సందేహం!" అన్నాడు.

ఇంటి పేరు మీసాల అతనికి మాత్రం మీసాలు ఉండవు.

"దేహం ఉన్నంతవరకు సందేహం తప్పదు. అడగండి!" అన్నాడు సుబ్బు.

"ఇంతకూ ఆ ఫ్లాష్‌బ్యాక్‌లోని పాత్రలలో ఏ పాత్రతో అయినా... మీకు సంబంధం ఉందా? లేక, ఆ నగ గురించి కర్ణాకర్ణిగా విని... ఏదైనా ప్లాన్ చేసుకున్నారా?" అడిగాడు వీసాచారి.

"నిజాం బంధువు మెడలో నుండి నగను దొంగిలించిన అప్పన్న మా ముత్తాత!"చెప్పాడు సుబ్బు.

"అనుకున్నాను. నక్క కడుపున నక్క కాక... పులి పుడుతుందా?"అన్నాడు వీసాచారి గొణు క్కుంటున్నట్లుగా.


"ఏమిటి?!!"

"అబ్బే ఏం లేదు! చెప్పండి. ఇంతకూ...ఆ నగకు, ఆ అమ్మాయి ఇందు కిడ్నాప్ చేయాడానికి కారణం?"

"నిజయితీగా బతికిన సుబ్బారావు గారు, ఇందుకు ముత్తాత! సుబ్బా రావుకు, మా ముత్తాత అప్పన్నకు మధ్య ఆ తర్వాత మాటల్లేవు. అప్పన్న ఆంధ్రా కు వెళ్ళిపోతే, సుబ్బారావు తెలంగాణా లో ఉండిపోయాడు. చాలా కష్టపడి పరి శోధించి... అప్పన్న, బ్రిటీష్ వాళ్ళు కలిసి... స్కెచ్ వేసి దొంగిలించిన ఆ నగను కనిపెట్టాడు. కనిపెట్టి దాన్ని ఎక్కడో దాచాడు."

"ఎక్కడ దాచాడు?"

"ఆ విషయం తెలుసుకోవడానికే... ఇందును కిడ్నాప్ చేయించాలి అనుకు న్నాను. కానీ, ఆ కిడ్నాపర్‌గాడు రెండు సార్లు వేరే అమ్మాయిలను ఎత్తుకు పోయాడు తప్ప ఇందును కిడ్నాప్ చేయ లేకపోయాడు!" అన్నాడు సుబ్బు.





"ఇంకో సందేహం!" అన్నాడు వీసాచారి.

"ఎన్ని దేహాలయ్యా బాబూ నీకు. సరే అడుగు!" అన్నాడు సుబ్బు.

"ఆ నగను, ఇందు ముత్తాత సుబ్బారావు సంపాదిస్తే... అది భారత్ ప్రభుత్వానికి ఇచ్చేసి ఉండాలి కదా? మీ నెరేషన్ ప్రకారం ఆయన నిజాయితీపరుడు కదా?" అడిగాడు వీసాచారి.

సమర్పించు కార్టూన్




"నా చేతిలో డబ్బు లేనంత వరకు నేనూ నిజయితీపరుడినే..." అన్నాడు సుబ్బు ఎకసె క్కంగా.

"ఇంకో ధర్మసందేహం!"

"సరే అడిగి తగలడండి." అన్నాడు సుబ్బు.

"ఒకవేళ ఆ నగను ఆయన సాధించి తన కుటుంబానికి ఇచ్చి ఉంటే, ఈపాటికి ఆయన తర్వాతి తరం వారు... ఆ నగను అమ్ముకుని ఉంటేనో?"

"ఏడ్చినట్లుంది మీ తెలివి! ఆ నగ అమ్ముకుని ఉంటే ఈ పాటికి హైదరా బాద్ హైటెక్ సిటీ, బంజారాహిల్స్, మియాపూర్, జుబ్లీహిల్స్ మొత్తం కొనేసి... మిగతా డబ్బుతో వరంగల్లులో ఓ వెయ్యి ఎకరాల వరిపొలం కొని ఉండేవాళ్ళు. అలా కొనలేదంటే ఆయన సంతానం ఆ నగను అమ్ముకోలేదని అర్థం.వారికి ఆ నగ విలువ ఇంక తెలి యదని అర్థం... లేదా ఆ నగ వారికి చెందిన ఏ బ్యాంకు లాకర్లోనో... పూర్వీ కుల నుండి సంక్రమించిన ఆస్థిలా బబ్బుందని అర్థం."

"వారి దగ్గర లేదని కూడా అర్థ మేమో?" అన్నాడు వీసాచారి.

"అబ్బబ్బా! అపశకునపక్షికి అన్న కొడుకులా తయారయ్యారేంటి మీరు? వారి దగ్గరే ఉంది. చనిపోయేటప్పుడు మా ముత్తాత అప్పన్న, ఆయన

కొడుకుతో సుబ్బారావు ఆ నగను దక్కించు కున్నట్లు వివరించి మరీ హరీమన్నట్ట!...

తులసి తీర్థం గొంతులో పోస్తే, మళ్ళీ ప్రాణం వెనక్కి వచ్చి... ఎలాగైనా ఆ వజ్రాల నగను దక్కించుకోండిరా అని చెప్పి మరీ... పుట్టుక్కుమన్నాట్ట!"

"మరి కాస్త తులసితీర్థం పోయాల్సింది... నరకానికి వెళ్లబోతూ, ఆకాశం నుండి నిలబడి చూసి... మళ్ళీ వెనక్కి వచ్చి, ఆ నగ ఎక్క డుందో వివరాలు గట్రా చెప్పి ఉండేవాడు మీ ముత్తాత!" అన్నాడు వీసాచారి.

"ఏంటి వెటకారమా?"

"అబ్బేకాదు గానీ... ఇంకొక్క చివరి లాస్ట్ ఆఖరి సందేహం!" అన్నాడు వీసాచారి.


"అడుగు!... ఆలస్యమెందుకూ?"

"సుబ్బారావుకు, అప్పన్నకు మధ్య గొడవొ చ్చింది కదా. మరి నువ్వు, ఆ ఇందు ఇంటికి అంత సులభంగా ఎలా వెళ్లగలుగుతున్నావ్?"

"గొడవ పెద్దలకు, వారి భార్యలకు, పిల్లలకు కాదు కదా! రెండుకుటుంబాల మధ్య మాటలు, రాకపోకలు అలాగే ఉన్నాయి. అలాగే ఉండేలా చేసాడు మా ముత్తాత. అప్పుడేకదా ఆ వజ్రాల నగ సంగతి మాకు కూడా తెలిసేది!...


మెల్లిగా సుబ్బారావు కుటుంబం నుంచి సమాచారం సేకరించే పనిలో పడ్డాయి ఆ తర్వాతి తరాలు!

నాకు తెలిసిన చివరాఖరి సమాచారం




డబుల్ ధమాకా




ప్రకారం సుబ్బారావు నగను ఎక్కడో దాచాడు. ఆ విషయాన్ని తన పిల్లలకు చెప్పి మరీ బాల్చీ తన్నేసాడు!

కచ్చితంగా ఆ నగ విషయం... ఇందు తండ్రి రాఘవరావుకు తెలుసు. మామూలుగా అడిగితే చెప్పడు. ఇందును కిడ్నాప్ చేసి మరీ, విషయం కక్కించాలనేది నా ప్లాన్!"

"కిడ్నాప్‌లో నీకు సహాయం చేస్తున్నాను కదా. మరి నాకేంటి?" అన్నాడు వీసాచారి.

"ఒక వజ్రం నీకు ఇస్తాను! అమ్ముకో!"

"ఒక్కో వజ్రం విలువ ఎంత ఉంటుంది?"

"ఇప్పటి లెక్కలో... రెండొందల కోట్లు!"

అది విని... వీసాచారి కళ్ళుతిరిగి పడి పోయాడు! **(సశేషం)**

# పదానందం-3

కూర్పు: పోపూరి విశ్వనాథ్, 9133197111



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ■ | 3 | ■ | 4 |
| | ■ | | ■ | 5 | | | |
| 6 | | | | ■ | | ■ | |
| | ■ | | ■ | 7 | | 8 | ■ |
| | ■ | | ■ | | ■ | 9 | |
| ■ | 10 | | | | ■ | | ■ |
| 11 | ■ | | ■ | ■ | 12 | | 13 |
| 14 | | | ■ | 15 | | ■ | |

**ఆధారాలు:**

**అడ్డం:**

1. ఆరోగ్యమే.... (4)
5. తడబడిన సైనాధ్యక్షుడు (4)
6. గ్రంథకర్త సరిగాలేదు (4)
7. విశ్రాంతి, పనిమధ్యలో ఖాళీ (3)
9. ఒక వాయిద్యం (2)
10. జరగబోయే కాలం (4)
12. కాంక్ష (3)
14. వారధి కట్టడంలో శ్రీరామునిచేత మన్ననలను పొందింది (3)
15. పదును (2)

**నిలువు:**

1. 'కన్యాశుల్కం' నవలలోని ప్రముఖ ఒక పాత్ర (5)
2. జనగణమన అధినాయకజయహే... (8)
3. కుదరదంటే కుదరదు (4)
4. ఆహ్వానింపబడ్డవాడు (3)
7. ఈ శక్తి లేకపోతే ప్రపంచం స్తంభించిపోతుంది (3)
8. రావణుని భార్య (4)
11. పైకొచ్చిన గడ్డ (2)
12. అందరినీ నిద్ర లేపేది (2)
13. కళ్యాణం వచ్చినా...వచ్చినా ఆగవంటారు (2)

సమాధానం వచ్చే సంచికలో...

**పదానందం-2 సమాధానం**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| హా1 | స్యా | నం2 | దం | ■ | ఔ3 | ■ | రే4 |
| వ | ■ | ద | ■ | చి5 | రా | యు | వు |
| భా6 | గ్య | న | గ | రం | ■ | ■ | ■ |
| వా | ■ | వ | ■ | జీ7 | డి | ప8 | ప్పు |
| లు | ■ | నం9 | మా10 | వి | ■ | న | ■ |
| ■ | పృ11 | ■ | తృ | ■ | కో12 | స | రు |
| ■ | అ13 | ను | భూ | తి | ■ | పొ | ■ |
| ఎ14 | డం | ■ | మి | ■ | పు15 | ట్టు | క |


నవ్వే లక్షణాన్ని మీ స్వంతం చేసుకోవడానికి...

హాస్యానందం


తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాసపత్రిక చందాదారులుగా చేరండి...

సంవత్సర చందా- రూ 300/-లు | రెండేళ్ళ చందా- రూ 500/-లు

జీవితచందా- రూ 5000/-

వివరాల కోసం -9849630637


Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P



చవకబారు వస్తువులు విలువైనవి
కావు...
విలువైన వస్తువులు చవకగా
ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

Hasyanandam October-2023. RNI No. APTEL 08387/01/1/2003-TC

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY AND MONTHLY

స్వాతి ©

సపరివార పత్రిక



40th YEAR

39.59 లక్షలు

SARA'SWATI' NAMASTHUBHYAM

SARA'SWATI' దేవిలో SWATI వుంది. సరస్వతీతనయ గనుకే 'సరస్వతీ మానసపుత్రిక స్వాతి' అయ్యింది అక్షర తపస్సు నుంచి ఉద్భవించిన సాహితీ సరస్వతే స్వాతి. సరస్వతీదేవి చతుర్భుజాలలోని ఓ చేతిలో వుండే పుస్తకమే స్వాతి. 'సీరియల్స్'ను పుష్పాలుగా, 'కథల'ను దీపతోరణంగా 'స్పెషల్ ఫీచర్స్' ధూపంగా, రెగ్యులర్ శీర్షికలలోని 'సత్యాన్వేషణ' ఛత్రంగా, 'వరఫలం' చామరంగా, 'కదిలే బొమ్మల కబుర్లు' తాంబూలంగా, 'ఫర్ U' నీరాజనంగా 'ఈ శీర్షిక మీదే' మంత్రపుష్పంగా, మిగిలినవాటితో రాజోపచార, దేవోపచార, భక్త్యోపచార, శక్త్యోపచారాలతో సరస్వతీదేవిని మాసం మాసం, వారం వారం పూజిస్తోంది 'స్వాతి'

'శీఘ్రం వినాశాయ మనోగతమంధకారమ్' అనేది సరస్వతీ ప్రార్థన. స్వాతిని చదివితే మనసులోని అంధకారం సత్వరంగా మాయమవుతుందని చెప్పడం మా అభ్యర్థన. సాహితీయజ్ఞంలో సరస్వతిని ఉపాసించే మీరు స్వాతి పాఠకదేవుళ్ళు. గత ఐదు దశాబ్దాలుగా స్వాతి సచిత్ర మాసపత్రిక మూడు దశాబ్దాలకుపైగా స్వాతి సపరివార పత్రిక నిరాఘాటంగా, అప్రతిహతంగా దూసుకువెళ్తున్నాయంటే అందుకు కారణం సరస్వతీమాత కరుణా కటాక్షవీక్షణాలు ఆ దేవిని ఉపాసించే స్వాతి పాఠకదేవుళ్ళకు శిరసు వంచి నమస్కరిస్తున్నాం.

A LOT CAN HAPPEN IN ADVERTISING IN SWATI